నేటి దినపత్రిక సూర్య
అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్
మంగళవారం 20 ఫిబ్రవరి 2024 పేజీలు 10

## లాయర్లకు అండగా..
# జగనన్న ప్రభుత్వం




**రాష్ట్ర చరిత్రలో తొలిసారి లా నేస్తం**

**రూ.100 కోట్లతో అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ఏర్పాటు**

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** లాయర్లకు జగనన్న ప్రభుత్వం పూర్తి అండగా ఉంటోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. స్థానిక చంద్రమౌళి నగర్‌లోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం పార్టీ లీగల్ సెల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ దేశ చరిత్రలో లాయర్ల కోసం లానేస్తం పథకాన్ని ప్రవేశపెట్టిన గొప్ప నాయకుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఏకంగా 50 కోట్ల రూపాయలను లా నేస్తం కింద యువ లాయర్ల తమ ప్రభుత్వం అందజేసిందని గుర్తు చేశారు. ఏకంగా రూ.100 కోట్ల నిధులతో అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్టును మన ప్రభుత్వం ఏర్పాటుచేసిందని తెలిపారు. ఇంతలా లాయర్లకు అండగా నిలబడిన జగనన్నకు మనమంతా తిరిగి అదే స్థాయిలో మేలు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వైఎస్.జగనన్నను గెలిపించుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. మిగతా 2లో



# మార్చి 3న
## పల్స్ పోలియో

పటిష్ట ఏర్పాట్లు చేయండి

హైరిస్క్ ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలి

వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ :** మార్చి 3న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని 100 శాతం విజయవంతం చేసేందుకు సమన్వయ శాఖల అధికారులు కృషిచేయాలని.. ప్రణాళికతో పటిష్ట 2

## సమస్యలు తక్షణం పరిష్కరించాలి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. సోమవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, డిఆర్ఓ పెద్ది రోజా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీ కుమారి, రవీంద్ర రావు , సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ విజయలక్ష్మీ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 178 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల నుండి అందిన స్పందన అర్జీలను నిర్ణీత గడువులోగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన ఫిర్యాదులు తిరిగి రీ ఓపెన్ కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రీ ఓపెన్ అయి పెండింగ్ లో వున్న పిటీషన్లను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించాలని ఆదేశించారు. మిగతా 2లో...



## పారదర్శకంగా సాధారణ ఎన్నికలు

నిర్వహించేందుకు, పర్యవేక్షించేందుకు బృందాలు నియమించాం

జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో సాధారణ ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకుగాను వివిధ ఎన్నికల అంశాలను పర్యవేక్షించేందుకు బృందాలను నియమిస్తూ జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఉత్తర్వులు మిగతా 2లో...

పటిష్ట ప్రణాళికతో..

## పది పరీక్షల నిర్వహణ

- అధికారులతో కలెక్టర్ సమీక్ష
- మార్చి 18 నుంచి 30 వరకు పదోతరగతి పరీక్షలు




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** జిల్లాలో పదవ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించేలా పటిష్ట ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి విద్యా శాఖాధికారులతో కలసి చీఫ్ సూపరింటెండెంట్లు , డెపార్ట్మెంటల్ ఆఫీసర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మార్చి 18 వ తేది నుంచి 30 వ తేది వరకు జరిగే పదవ తరగతి పరీక్షలకు జిల్లాలో 420 ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్ నుండి 31,291 మంది విద్యార్థులు 147 పరీక్షా కేంద్రాలల్లో పరీక్షలకు హాజరవుతున్నా రన్నారు. పరీక్షా కేంద్రాలకు నిర్దేశించిన సమయానికే మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)

## మార్చి 3న పల్స్ పోలియో

ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. పల్స్ పోలియో కార్యక్రమ సన్నద్ధతపై సోమవారం కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధ్యక్షతన వర్చువల్ విధానంలో జిల్లాస్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో పాటు ఐసీడీఎస్, కార్మిక శాఖ, పంచాయతీరాజ్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి, మెప్మా, ఆర్‌టీసీ, రైల్వే తదితర విభాగాల అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ మార్చి 3న ప్రత్యేకంగా ఏర్పాటుచేసే బూత్ స్థాయిలో పెద్దఎత్తున పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతుందన్నారు. మార్చి 4, 5 తేదీల్లో ఇంటింటి సర్వే నిర్వహించి, మిగిలిపోయిన చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 2,48,868 మంది 0–5 ఏళ్ల వయసు చిన్నారులు ఉన్నారని.. వీరందరికీ పోలియో చుక్కలు వేసేందుకు 1,008 బూత్‌లతో పాటు 34 మొబైల్ బూత్‌లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు క్షేత్రస్థాయిలో అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసేలా అధికారులు చూడాలన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంపై ఇప్పటి నుంచే వివిధ మార్గాల ద్వారా అవగాహన కల్పించాలని, ముఖ్యంగా హైరిస్క్ ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు తదితర చోట్ల కూడా పాయింట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాస్థాయి సూపర్వైజరీ అధికారులు కార్యక్రమం పూర్తిస్థాయిలో విజయవంతమయ్యేలా చూడాలని.. ఏ ఒక్కరూ మిగిలిపోకుండా ఇమ్యునజైషేన్ జరిగేలా చూడాలని కలెక్టర్ డిల్లీరావు ఆదేశించారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. అమృత, జిల్లా ఎయిడ్స్ అండ్ లెప్రసీ, టీబీ అధికారి డా. జె.ఉషారాణి, డీపీఎంవో డా. నవీన్, జిల్లా పాఠశాల విద్యాధికారి యూవీ సుబ్బారావు, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అధికారి ఉమాదేవి, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

### పటిష్ట ప్రణాళికతో..

## పది పరీక్షల నిర్వహణ

సంబంధిత మెటీరియల్‌ను పోలీసు భద్రత మధ్య తీసుకువెళ్లాలన్నారు. పరీక్ష అనంతరం జవాబు పత్రాలు పరీక్షా కేంద్రం నుండి పోస్ట్ ఆఫీసుకు తరలించే వరకు చీఫ్ సూపరింటెండెంట్లు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని, ఇందుకు డిపార్ట్మెంటల్ అధికారులు సహాయం అందించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లోనూ , సమీప ప్రాంతాల్లోనూ జిరాక్స్ మిషన్లు , జిరాక్స్ షాపులు




పరీక్షల సమయం ముగిసే వరకు మూసివేయించాలన్నారు. అలాగే పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని పోలీస్ శాఖాధికారులకు సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందన్నారు. వేసవి దృష్ట్యా త్రాగునీరు అందుబాటులో వుంచాలని మున్సిపల్ శాఖాధికారులకు సూచించామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద శానిటేషన్ నిర్వహణ, పరీక్షా కేంద్రాలలో ఫస్ట్ ఎయిడ్, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో వైద్య శిబిరాలను వైద్య ఆరోగ్య శాఖాధికారులు ఏర్పాటు చేస్తారన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి సమస్యలు , సందేహాలు వుంటే పరిష్కరించేందుకు కలక్టరేట్ లో ప్రత్యేకంగా కంట్రోల్ రూము ఏర్పాటు చేయడం జరిగిందని , క్షేత్రస్థాయిలో ఇబ్బందులు వుంటే వెంటనే కంట్రోల్ రూముకు తెలియజేస్తే సంబంధిత అధికారులు పరిష్కరించడం జరుగుతుందన్నారు. పరీక్షల నిర్వహణకు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను అధికారులందరు ఖచ్చితంగా పాటించి బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు.

సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, ఆర్జెడి లింగేశ్వర రెడ్డి, డిఈఓ శైలజ , అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామ్ ( ఏసిజిఇ) కె.వెంకట రెడ్డి , డిస్ట్రిక్ట్ కామన్ ఎగ్జామినేషన్ సెక్రెటరీ లలిత్ ప్రసాద్ , డిప్యూటీ డిఈఓ లు ఎం.నిర్మల , పి.వేంకటేశ్వర రావు, అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.శివనాగేశ్వర రావు , చీఫ్ సూపరింటెండెంట్లు , డెపార్ట్మెంటల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



# లాయర్లకు అండగా జగనన్న ప్రభుత్వం



(మొదటిపేజీ తరువాయి)

పేదోడి తరఫున లాయర్లంతా చిత్తశుద్ధితో పోరాడినప్పుడే జగనన్న చేస్తున్న సాయానికి సార్థకత చేకూరుతుందని పేర్కొన్నారు. మన ప్రభుత్వం పేదల ప్రభుత్వమని చెప్పారు.

**గెలుపే లక్ష్యంగా ముందుకెళదాం**

వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మనమంతా ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశఖ మంత్రి విడదల రజిని తెలిపారు. మోసం చేయడం తమకు చేతకాదని చెప్పారు. ఉన్నది ఉన్నట్లుగా తాను వ్యవహరిస్తానని పేర్కొన్నారు. వరుసగా రెండు సార్లు మనం పశ్చిమ నియోజకవర్గంలో గెలవలేకపోయామని తెలిపారు. అందుకు కారణాలు ఏమైనా గాని, వచ్చే ఎన్నికల్లో మాత్రం ఎలాంటి తప్పులు జరగకుండా ముందుకు సాగాల్సిన అవసరం మనందరిపై ఉందని పేర్కొన్నారు. వార్డుల వారీగా పూర్తి స్థాయిలో పనిచేయాల్సి న అవసరం ఉందన్నారు. పశ్చిమలో పార్టీ గెలుపు కోసం ఏందాకైకా కష్టపడి పనిచేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని వెల్లడించారు. ప్రజల అండదండలు మనకే ఉన్నాయని, ఉత్సాహంగా ఎన్నికలకు సిద్ధం కావాలని పేర్కొన్నారు. శాసనమండలి విప్ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి లీగల్ విభాగం ఎంతో బలమని చెప్పారు. పార్టీకి పూర్తి స్థాయిలో అండగా నిలబడుతూ లీగల్ విభాగం ఎంతో కృషి చేస్తోందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పోలూరి వెంకటరెడ్డి, కె.రామకృష్ణారెడ్డి, లీగల్ సెల్ నాయకులు సయ్యద్‌బాబు, అబ్రహం లింకన్, పోకల వెంకటేశ్వర్లు, బార్ కౌన్సిల్ సభ్యులు రోళ్ల మాధవి, బి.బ్రహ్మారెడ్డి, క్రాంతి అనిల్, మొండితోక శ్రీనివాసరావు, ఎంవీ సుబ్బారెడ్డి, శ్యామల సుధాకర్‌రెడ్డి, మంజుల, ఝాన్సి, రత్నకుమారి, రేవతి, బాలా త్రిపురసుందరి, ఇందిర, సోని, లీగల్ సెల్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## సమస్యలు తక్షణం పరిష్కరించాలి

(మొదటిపేజీ తరువాయి)

త్వరలో భారత ఎన్నికల కమిషన్ రానున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించే అవకాశం వున్నందున జనవరి 22 కు ముందు, ఆ తరువాత ఉన్న అన్ని క్లయిమ్ లను నిబంధనల మేరకు పరిష్కరించాలన్నారు. బుధవారం సాయంత్రం లోపు అన్ని పెండింగ్ క్లయిమ్ లు పరిష్కరించి నివేదిక అందజేయాలన్నారు. నిర్ణీత గడువు లోపు పరిష్కరించని అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వేణుగోపాల్ , సిపిఓ శేషశ్రీ , సాంఘీక సంక్షేమ శాఖ డీడీ మధుసూధనరావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. వెంకటేశ్వర్లు, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ ఎస్.ఈ బ్రహ్మయ్య , డిఎస్ఓ కోమలి పద్మ , డియం అండ్ హెచ్ఓ డా. విజయలక్ష్మీ , డిటిసి షేక్ .కరీం తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా సాధారణ ఎన్నికలు

(మొదటిపేజీ తరువాయి)

జారీ చేశారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు వివిధ అంశాలపై 16 మంది నోడల్ అధికారులను కలెక్టర్ ఇప్పటికే నియమించారు. వీరు కాక ఎన్నికలలో డబ్బు, మద్యం, ప్రలోభాల నియంత్రణకు ఈ బృందాలు దోహదం చేస్తాయని, తద్వారా ఎన్నికలు పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు వీలవుతుందని తెలిపారు. వీడియో సర్వైలెన్స్ టీం, వీడియో వ్యూఇంగ్ టీం, అకౌంటింగ్ టీం, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్ టీం లను జిల్లాలో 7 అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా బృందాలను కలెక్టర్ నియమించారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు గుర్తించుటకు వీడియో బృందాలు అభ్యర్థుల ప్రచార కార్యక్రమాలు వీడియో చిత్రీకరణ చేస్తాయని, వీటిని వీడియో వ్యూఇంగ్ బృందాలు క్షుణ్ణంగా పరిశీలించి, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు గుర్తించి నివేదికలు సిద్ధం చేస్తాయని తెలిపారు. అకౌంటింగ్ టీం ఎన్నికల నిబంధనల మేరకు అభ్యర్థుల ఎన్నికల వ్యయం పరిశీలించి జిల్లా ఎన్నికల అధికారికి, రిటర్నింగ్ అధికారులకు నివేదికలు అందజేస్తాయన్నారు. ఫ్లయింగ్ స్కాడ్స్ ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై అందే ఫిర్యాదులపై వీడియో బృందాల సహాయంతో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తాయన్నారు. స్టాటిక్ సర్వైలెన్స్ టీం ఆయా నియోజకవర్గాల పరిధిలోపల, జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి డబ్బు, మద్యం, కానుకలు అక్రమ రవాణా కాకుండా నిరోధిస్తాయన్నారు.

## సంక్షేమ సారథులు వాలంటీర్లు



**నందిగామ, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:** జుజ్జూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన మండల స్థాయి వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా ఉత్తమ సేవలందించి అవార్డులకు ఎంపికైన వాలంటీర్లకు "సేవారత్న" – "సేవా మిత్ర" పురస్కారాలను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సంక్షేమ క్యాలెండర్ ను అనుసరించి ఎప్పుడు, ఏ పథకం అమలు అవుతుందో ప్రజల దగ్గరకు వెళ్లి వివరించి.. వారి చేత దరఖాస్తు చేయించే సేవా సైనికులు వాలంటీర్లేనని.. ఏపీ లోని వాలంటీర్ల వ్యవస్థకు దేశవ్యాప్తంగా ప్రశంసలందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడిన బైక్



**గన్నవరం, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ :** గన్నవరం సమీపంలోని దావాజీగూడెం గ్రామంలో గల పంట కాలవ సమీపంలో ఉన్న బావిలో ప్రమాదవశాత్తు బైకు బోల్తా పడింది. బైక్ పై ప్రయాణిస్తున్న దావాజీగూడెం గ్రామానికి చెందిన మధ్యన సత్యనారాయణ, కారంపూడి సాంబశివరావులకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సహాయంతో క్షతగాత్రులను బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రోడ్డు నిర్మాణంతో విద్యార్థులు హర్షం



**కృత్తివెన్ను ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ :** వర్షం వస్తే పాఠశాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడే వారు విద్యార్థులు, ఉపాధ్యాయులు. గతంలో జడ్పిటిసి మైల రత్నకుమారి విద్యార్థుల కష్టాలను చూసి రోడ్డుకు ఇసుకను వేయించారు. సోమవారం సుమారు ఐదు లక్షల నిధులతో లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టడంతో జడ్పిటిసి పనులను పరిశీలించారు అనంతరం ఆమె మాట్లాడుతూ ఎంతోకాలంగా విద్యార్థులు బురదలో పాఠశాలకు వెళ్లడం బాధించిందని జడ్పీ నిధులతో రోడ్డు వేయించడం సంతోషంగా ఉందన్నారు. గ్రామంలో ఇంకా మూడు సిమెంట్ రోడ్లు వేయడం జరుగుతుందని తెలిపారు. ఇంత అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని, పెడన వైసిపి ఇన్చార్జ్ ఉప్పాల రాముని అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ పులగం సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ పులగం నరసింహారావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సతీష్‌కు చిలకలపూడి పరామర్శ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు చిలకలపూడి పాపారావు యాక్సిడెంట్ అయిన యువకుడు సతీష్‌ను పరామర్శించారు. ఆదివారం బైక్ స్కిడ్ అయ్యి యాక్సిడెంట్‌లో గాయపడిన సతీన్‌ను సోమవారం రాష్ట్ర సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు బిసి సంఘం అధ్యక్షులు జననేన నాయకులు చిలకలపూడి పాపారావు ప్రభుత్వ వైద్యశాలలో పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట పలువురు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం





**నందివాడ, మేజర్ న్యూస్:** మండలంలోని పోలుకొండ గ్రామంలో సోమవారం ఉదయం 11 గంటల సమయంలో కొప్పురావూరి సురేష్ అనే వ్యక్తి పూరిల్లు షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైంది. సురేష్ తన కుటుంబ సభ్యుల పోషణ నిమిత్తం ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. సురేష్ కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.ఇద్దరు పిల్లలు ఉదయం 9 గంటల సమయంలో గుడివాడ కాలేజీకి వెళ్లిపోయారు. సురేష్ లేని సమయంలో ఈ సంఘటన జరిగింది. ఇంటిలో సురేష్ భార్య మాత్రమే ఉన్న సమయంలో ఈ షార్ట్ సర్క్యూట్ జరిగింది. షార్ట్ సర్క్యూట్ తో కాలిపోతున్నా ఇంటిని పక్కనే ఉన్న గోవర్ధన ట్రేడర్స్ రైస్ మిల్లులో పనిచేస్తున్న ముఠాకూలీలు చుట్టుపక్కల ప్రజలు మొత్తం హుటాహుటిన వచ్చి మంటలును అదుపు చేయడం జరిగింది. అగ్నికి ఆహుతి అవుతున్న ఇంటిని చూసి ముఠా కూలీలు చుట్టుపక్కల ప్రజలు వచ్చేలోపే ఇంట్లో ఉన్న వంట సామగ్రి, బట్టలు కాలి బూడిద అయ్యాయి. విషయం తెలుసుకున్న సురేష్ హుటా హుటినా ఇంటికి వచ్చేసరికి జరగవలసిన నష్టం జరిగిపోయింది. సురేష్ కుటుంబ సభ్యులు కట్టు బట్టలతో రోడ్డున పడి లబోదిబోమంటు ఏడుస్తున్నారు. దీనిపై ప్రభుత్వ అధికారులు స్పందించి సురేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# తన ఎదుగుదలకు గుడివాడ అభివృద్ధిని తాకట్టుపెట్టిన స్వార్థపరుడు కొడాలి నాని






**గుడివాడ, మేజర్ న్యూస్:** తన ఎదుగుదలకు గుడివాడ అభివృద్ధిని తాకట్టుపెట్టిన స్వార్థపరుడు ఎమ్మెల్యే కొడాలి నాని అని టీడీపీ ఇన్చార్జి వెనిగండ్ల రాము విమర్శించారు. గుడివాడ 4వ వార్డులోని శ్రీరామపురంలో బాబు ష్యూరిటీ భవిషత్ గ్యారంటీ కింద టీడీపీ, జనసేన నాయకులతో కలిసి వెనిగండ్ల రాము సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కొడాలి నాని రెండు దశాబ్దాలుగా తాకట్టుపెట్టి 20ఏళ్లుగా ఎమ్మెల్యేగా కొనసాగుతూ గుడివాడ అభివృద్ధిని మంటగలిపారన్నారు. భూదోపిడీతో పాటూ, మట్టి, ఇసుక వంటి వనరులను లూటీచేసి రూ. వేల కోట్లు వెనుకేసుకున్నట్లు ఆరోపించారు. మరోసారి అమాయకంగా ప్రజలు గెలిపిస్తే గుడివాడ, నియోజక వర్గ ప్రజలు ఎందుకూ పనికిరాకుండా పోతారన్నారు. గుడివాడ నడిబొడ్డున ప్రవహించే చింతల కాలువ దుస్థితిని సెల్ఫీతీసి ఇదా మీ అభివృద్ధి అంటూ ఎమ్మెల్యే, వైసీపీ ప్రభుత్వానికి వెనిగండ్ల రాము ఛాలెంజ్ విసిరారు. ఇంటింటికీ తిరిగి సూపర్ సిక్స్ పథకాలతో టీడీపీ రూపొందించిన మినీ మేనిఫెస్టో పై ప్రచారం నిర్వహించి వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. అనంతరం చిరు వ్యాపారులకు తోపుడుబళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి, టీడీపీ–జనసేన నాయకులు సాంబశివరావు, వసంతవాడ దుర్గారావు, లింగం ప్రసాద్, యార్లగడ్డ సుధారాణి, మెరుగు మోజేస్, శొంఠి రామకృష్ణ, సయ్యద్ జబీన్, సూరిబాబు, ప్రభు, రమాదేవి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుపై దాడి హేయమైన చర్య

### జనసేన జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే జర్నలిస్టులపై వైసీపీ నాయకుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఉమ్మడి కృష్ణా జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కొండవీటి సునీత అన్నారు. రాప్తాడులో సిద్ధం బహిరంగ సభలో ఫోటో కవరేజ్ కి వెళ్ళిన సీనియర్ జర్నలిస్ట్, ఫోటోగ్రాఫర్ కృష్ణ పై వైసిపి నాయకుల, కార్యకర్తల మూకమ్మడి దాడి సమాజంలో చాలా దారుణమని, ఇంకా జర్నలిస్టులపైనే దాడి చేస్తే ఇంకా రాష్ట్రంలో పరిస్థితి ఏవిధంగా అర్థం అవుతుంది అని, తక్షణమే జర్నలిస్టు కృష్ణపై దాడి చేసిన వారిని పోలీసులు పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. జర్నలిస్టు అనేవారు అన్ని పార్టీల సమావేశాలకు వెళ్ళవచ్చని, అన్ని న్యూస్ కవర్ చేసుకోవచ్చని, కానీ వైసీపీ సిద్ధం బహిరంగ సభలో ఫోటోలు తీయడానికి వెళుతున్న జర్నలిస్ట్ కృష్ణ పై ఈ విధంగా వైసీపీ నాయకులు దాడి చేయడానికి రాష్ట్ర ప్రజలందరూ కూడా ఖండించాల్సిన సంఘటనని, రాప్తాడు సిద్ధం బహిరంగ సభకు దాదాపు 450 కిలోమీటర్ల దూరం నుండి కూడా ప్రజల్ని ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేసి ప్రజలను తరలించారని, ఎన్ని లక్షల మంది ప్రజలను తరలించిన, రాష్ట్ర ప్రజలందరూ కూడా మీరు ఏ విధంగా జనాన్ని తరలిస్తున్నారు ప్రతి ఒక్కరు కూడా చూస్తున్నారని, జనాలను చూపించి ఓట్లు అడుగుదాము ఉద్దేశంతో ప్రస్తుత వైసిపి పాలకులు ఉన్నారని, కానీ రాష్ట్రంలో ప్రజలంతా కూడా జనసేన టిడిపి ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి తీసుకురావడానికి డిసైడ్ అయి ఉన్నారని, జనాలను తరలించి ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని, రాష్ట్ర ప్రజలందరూ కూడా గమనిస్తున్నారని ఆమె అన్నారు. మరొకసారి ప్రజలు మోసపోవడానికి సిద్ధంగా లేరని ఆమె అన్నారు.

### విలేఖరి పై దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

**కృత్తివెన్ను ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ :** ఓ ప్రముఖ పత్రిక ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైకాపా కార్యకర్తలు చేసిన దాడిని జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా జనసేన కార్యదర్శి కూనసాని నాగబాబు సోమవారం ఒక ప్రకటనలో ఖండించారు ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ పార్టీ జండా కర్రలతో వీపుపై రక్తస్రావం అయ్యేలా కొట్టిన తీరు బాధించిందని అన్నారు. సమాజ శ్రేయస్సు కోసం నిస్వార్ధంగా పనిచేసే పత్రిక విలేకరులపై దాడి ప్రభుత్వ నిరంకుశ వైఖరికి ప్రత్యక్ష ఉదాహరణ అన్నారు. పాత్రికేయ మిత్రులను గౌరవించలేని వారికి ప్రజాస్వామ్యంపై ఏం గౌరవం ఉంటుందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ చాలీచాలని జీతాలతో జీవితాలను గడుపుతూ వార్త కోసం ప్రాణాలను సైతం లెక్కచేయక శ్రమించే పత్రికా మిత్రుల పట్ల దాడికి తెగబడడం వైకాపా ప్రభుత్వానికే చెల్లిందన్నారు. ఈ దాడికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని జిల్లా కార్యదర్శి నాగబాబు ధ్వజమెత్తారు.




### పత్రిక ఫోటోగ్రాఫర్ పై చేసిన దాడులను ఖండించిన గడ్డంరాజు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** పత్రిక ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైకాపా కార్యకర్తలు చేసిన దాడిని జిల్లా బీసీనాయకులు జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డంరాజు ఖండించారు. ఈ సందర్భంగా గడ్డంరాజు మాట్లాడుతూ పార్టీ జండా కర్రలతో వీపుపై రక్తస్రావం అయ్యేలా కొట్టిన తీరు బాధించిందని అన్నారు. సమాజ శ్రేయస్సు కోసం నిస్వార్ధంగా పనిచేసే పత్రిక విలేకరులపై దాడి ప్రభుత్వ నిరంకుశ వైఖరికి ప్రత్యక్ష ఉదాహరణ అని అన్నారు. పాత్రికేయ మిత్రులను గౌరవించలేని వారికి ప్రజాస్వామ్యంపై ఏం గౌరవం ఉంటుందని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ చాలీచాలని జీతాలతో జీవితాలను గడుపుతూ వార్త కోసం ప్రాణాలను సైతం లెక్కచేయక శ్రమించే పత్రికా మిత్రుల పట్ల దాడికి తెగబడడం వైకాపా ప్రభుత్వానికే చెల్లిందని అన్నారు. ఈ దాడికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని జిల్లా బీసీ నాయకులు జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు డిమాండ్ చేశారు.



### కమిషనర్ హేమామాలిని కలిసిన జనసైనికులు

**నందిగామ, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:** పట్టణంలో మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహించడానికి నియమితులైన హేమ మాలినిని పట్టణ మున్సిపల్ కార్యాలయంలో జనసేన నాయకులు కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పట్టణంలోని ప్రజలు పడుతున్న పలు సమస్యలను ఆమె దృష్టికి తేవడం జరిగింది. పట్టణంలో భాగమైన అనాసాగరం ప్రజలు పట్టణ ప్రజలతో సమానంగా పన్నులు చెల్లిస్తున్నా నందిగామ టిక్కెట్ పై ఎక్స్ప్రెస్ బస్సు రవాణా సౌకర్యం కల్పించడం లేదని గత కమిషనర్‌కు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోలేదని అన్నారు. హైవే నిర్మాణంలో భూములు కోల్పోయిన వారికి ఇంతవరకు వారికి నష్ట పరిహారం రాలేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ 20 వ వార్డు కౌన్సిల్ సభ్యులు తాటి వెంకట కృష్ణ, పట్టణ పార్టీ అధ్యక్షులు శివకృష్ణ,వీర మహిళా విభాగం నాయకురాలు మేకపోతుల శ్రీలక్ష్మి యాదవ్, ఉపాధ్యక్షులు కొమ్మవరపు స్వామి, శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి తెప్పలి కోటేశ్వర రావు, రామిశెట్టి లక్ష్మణ రావు,ఆకుల వెంకట్,వంశీ కృష్ణ, సూర్య,గోపాల్, నల్లగొండ శ్రీనివాస్, నరేంద్ర నాయకులు పూజారి రాజేష్ పాల్గొన్నారు.

### మానవత్వం చాటుకున్న ఎమ్మెల్సీ అరుణ్ కుమార్



**నందిగామ, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:** కీసర గ్రామానికి చెందిన గీట్ల సాయికుమార్ కు నందిగామ పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరుగగా.. అపస్మారక స్థితిలో పడి ఉన్న వ్యక్తిని అంబులెన్స్ లో నందిగామ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆ సమయంలో అక్కడే ఉన్న శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ రోడ్డు ప్రమాదం బాధితుడి వివరాలు తెలుసుకొని.. వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. తీవ్ర గాయాలైన గీట్ల సాయికుమార్‌కు మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించాలని డాక్టర్లు సూచించగా వెంటనే తన సొంత నిధులతో వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసి విజయవాడ ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీని కలిసిన గ్రామపంచాయతీ కార్యదర్శులు



**నందిగామ, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:** పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్‌ని నందిగామ, చందర్లపాడు గ్రేడ్ –5 పంచాయతీ కార్యదర్శులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 11 విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, సీఎం జగన్‌కు ధన్యవాదాలు తెలుపుతూ ఎమ్మెల్సీని శాలువాతో సత్కరించారు.అనంతరం జీవో ఎంఎస్ నెం.11 అమలుపై కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి.. జీవో సక్రమంగా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ని గ్రేడ్ –5 పంచాయతీ కార్యదర్శులు కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామ సచివాలయ వ్యవస్థను రూపొందించి.. లక్షలాది ఉద్యోగాలను సృష్టించి యువతకు ఉపాధి కల్పించారని గుర్తు చేశారు. ప్రతి గ్రామ పంచాయతీకి ప్రత్యేకంగా ఒక కార్యదర్శిని కేటాయించడం ద్వారా పంచాయతీల కార్యకలాపాల నిర్వహణలో వేగం పెరిగే అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ అపోలో విద్యాసంస్థల్లో కుమోటివేషన్ కార్యక్రమం






**నందిగామ, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:** పట్టణంలోని కాకతీయ అపోలో విద్యాసంస్థల్లో అమ్మవందనంతో పాటు, సోమవారం నాడు విద్యార్థిని, విద్యార్థులకు, ఉపాధ్యాయుల కుమోటివేషనల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సైకాలజిస్ట్, మోటివేషనల్ స్పీకర్ కెరీర్ కౌన్సిలర్, దాదాపు 900 స్కూల్స్కు, ఎనిమిది లక్షల పైగా విద్యార్థులను, తన మోటివేషన్ ద్వారా ప్రభావితం చేసిన హైదరాబాద్ వాసి సంద్ర సుధీర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల చైర్మన్ కాపా రవీంద్రనాథ్ మాట్లాడుతూ, విద్యార్థులకు మానవతా విలువలతో పాటు, వారి హెయిర్ స్టైల్, డ్రెస్ కోడ్, చదువుపై ఆసక్తి, ఇలాంటి వాటిలో వారి ప్రవర్తనలో మార్పు కొరకు, మేము ప్రయత్నం చేస్తున్నప్పటికీ, ఇంకా దానికితోడు ఇలాంటి స్పీకర్స్ మోటివేషన్ ద్వారా, విద్యార్థులను ఉత్తేజపరచాలని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మోటివేషనల్ స్పీకర్ సంద్ర సుధీర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మనసు ఆధీనంలో ఉండాలంటే ముందుగా మన బాడీ మన కంట్రోల్ లో ఉండాలని అన్నారు. టీవీలు, కంప్యూటర్లు, సెల్ ఫోన్లు, ఇలాంటి అనవసర విషయాలపై దృష్టి పెట్టకుండా, మనకు కావలసిన చదువుపై శ్రద్ధ పెట్టాలని, చెడు సవాసాలు పట్టొద్దని, దానివల్ల మీ కుటుంబం ఇబ్బందులు పాలవుతుందని, అలాకాకుండా అందరూ చక్కగా చదివి మీరు,మీకు, మీ స్కూలుకు మంచి పేరు తీసుకురావాలని, ఇలాంటి మంచి కార్యక్రమం అమ్మవందనం అన్ని పాఠశాలలో జరగాలని ఉద్దేశించారు. దీనికి మంత్రముగ్ధులై అందరూ విని తిలకించి ఆనందించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ స్కూల్ ఎక్సెన్స్ సీబీఎస్ఈ డైరెక్టర్ కాపా కార్తికేయ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రెల్లి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ధనాల రేణుక ఫణీంద్ర



**గుడివాడ, మేజర్ న్యూస్:** రెల్లి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ధనాల రేణుక ఫణీంద్ర ఎన్నికవడం అభినందనీయమని రెల్లి సంక్షేమ సంఘం నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడలో ఆదివారం జరిగిన జాతీయ రెల్లి ఎస్సీ కులాల సంక్షేమ సంఘం సమావేశంలో జాతీయ అధ్యక్షులు భూపతి అప్పారావు గుడివాడకు చెందిన ధనాల రేణుక ఫణీంద్రకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ముత్యాల ఆనందరావు చేతుల మీదుగా ధనాలకు నియామక పత్రాన్ని అప్పారావు అందజేశారు. ఈ సందర్భంగా రెల్లి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఫణీంద్ర మాట్లాడుతూ రెల్లి కులస్థులు ఏరంగంలో ఉన్నా సమస్యలపై పోరాటం చేయడంతో పాటు, ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు.

## గాజు గ్లాస్ చాయ్‌తో చర్చ కార్యక్రమంలో రమాదేవి



**చందర్లపాడు, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:** చందర్లపాడు మెయిన్ బజార్‌లో గాజు గ్లాస్‌తో ఛాయ్, ఛాయ్ తో చర్చ కార్యక్రమంలో భాగంగా భవన నిర్మాణ కార్మికులకు జనసేన పార్టీ సింబల్ అయినటువంటి గాజు గ్లాసుతో ఛాయ్‌ను జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ తంబళ్లపల్లి రమాదేవి అందించారు. వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి, సంక్షేమం జనసేన పార్టీ తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన జిల్లా ఉపవిద్యాశాఖాధికారి




**గన్నవరం, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ :** సోమవారం గన్నవరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను జిల్లా ఉప విద్యాశాఖాధికారి అల్లూరి రవిప్రకాష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పదవతరగతి ఉత్తీర్ణతా శాతం గురించి, విద్యార్థుల చదువు తీరుతెన్నులగురించి సమగ్రంగా ఆరాతీశారు. తదుపరి హైస్కూల్ ప్లస్ పి.జీ టీలతో ముఖాముఖి నిర్వహించి విద్యార్థినుల ఉత్తీర్ణతాశాతం గురించి తగు సూచనలు చేయటమే కాక 43 మంది విద్యార్థినులు ఉండటం పట్ల ఆశ్చర్యం, ఆనందం వెలిబుచ్చారు. పి.జీ.టీల కృషికి అభినందనలు తెలిపారు. స్కూల్ కాంప్లెక్స్ సందర్శించి జరుగుతున్న విధి విధానాలపట్ల సంతృప్తి వ్యక్తపరిచారు. స్థానిక పాఠశాలకు సంబంధించి కబడ్డీ పోటీలలో జిల్లాస్థాయికి ఎంపిక అయ్యి కృష్ణాజిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న 8 వ తరగతి విద్యార్థి జి.నాగబాలాజీనీ తర్ఫీదునిచ్చి ప్రోత్సహించిన వ్యాయామోపాధ్యాయులు ధనాల నాగరాజును అభినందించారు. ఈ కార్యక్రమ ఆసాంతం రవిప్రకాష్ తో పాఠశాల ప్రధానోపాధ్యాయిని నిమ్మగడ్డ రవీంద్రభవాని పాల్గొన్నారు.

## అరుణాచల గిరి ప్రదక్షిణకు స్పెషల్ బస్



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అరుణాచల గిరి ప్రదక్షిణకు స్పెషల్ బస్ నియమించినట్లు కె.హనుమంతరావు తెలిపారు. సోమవారం ఆర్.టి.సి డిపో కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ ప్రతి నెల పౌర్ణమికి భక్తుల సౌకర్యార్థం అరుణాచల గిరి ప్రదక్షిణ కోసం నడుపబడుతున్న మచిలీపట్నం ఆర్.టి.సి స్పెషల్ బస్సు ఈ మాసం పౌర్ణమికి ఈ నెల 22న సాయంత్రం 5 గంటలకు మచిలీపట్నం నుండి బయలు దేరి రేపల్లె మీదుగా శ్రీకాళహస్తి, కాణిపాకం, అర్ధవీడు,సిరిపురం, అరుణాచలం వెళ్ళి 23 వతేది పౌర్ణమి రోజు దైవ దర్శనం, అరుణాచల గిరి ప్రదక్షణ చేసుకుని అనంతరం కంచి, విష్ణుకంచి, కామాక్షిమ్మగుడి, బంగారు బల్లి, తిరుత్తణి, దర్శించుకుని మచిలీపట్నం 25 వ తేదిన రావడం జరుగుతుందన్నారు. ఈ స్పెషల్ బస్సునకు రిజర్వేషన్ సౌకర్యం కలదు. ఈ బస్సు టికెట్లను ఆన్‌లైన్ ద్వారా కానీ ఎ.టి.బి ఏజెంట్ల వద్ద కానీ లేదా రిజిస్ట్రేషన్ కౌంటర్ వద్ద కానీ పొందవచ్చన్నారు. ఒకొక్కరికి రానుపోనూ చార్జీలు రూ.3 వేలు, రిజిస్ట్రేషన్ కొరకు 8247529433 ను సంప్రదించవచ్చన్నారు.

## జూపూడి ప్రభాకర్ వాక్యలు అతని వ్యక్తిగతం

### మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోవా గోవర్ధన్



**అవనిగడ్డ, మేజర్ న్యూస్: :** అంబేద్కర్ విదేశీ విద్యా పథకం పేరు మార్చినా తప్పులేదంటూ జూపూడి ప్రభాకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను జిల్లా అధ్యక్షుడు దోవా గోవర్ధన్ తీవ్రంగా ఖండించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అంబేద్కర్ విదేశీ విద్య పేరు తొలగించడం ఆ విద్యా పదకానికి షరతులు పెట్టడం తాము వ్యతిరేకమని, జూపూడికి నైతిక విలువలు లేవని గోవర్ధన్ అన్నారు. ఆదివారం మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో మాజీ ఎస్సీ కమిషన్ చైర్మన్ జూపూడి ప్రభాకర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు మీద చేసిన పలు అభ్యంతరకర వ్యాఖ్యలు అతని వ్యక్తిగత మైనవనిగా మాల మహానాడుకి, బిఆర్ అంబేద్కర్ అభిమానులకి సంఘాలకు ఏ విధమైన సంబంధం లేదని అన్నారు. ఎస్సీ సంక్షేమం సబ్ ప్లాన్ కార్పొరేషన్, నిధులు అంబేద్కర్ విదేశీ విద్య వారి అభివృద్ధి విషయాలపై అతనికి ఏమాత్రం సరైన అవగాహన ఉన్నా నాటి లెక్కలు నేటి లెక్కలు ప్రజలకు చెప్పాలని అన్నారు. గతంలో అంబేద్కర్ విదేసి విద్య పదకంలో వేల మంది పేద విద్యార్థులు విదేశాలకు వెళ్ళి చదివారని నేడు కేవలం సుమారు 500 లోపే ఆ పథకానికి సెలెక్ట్ అవ్వడం వెనుక కారణాలు తెలుపాలని గోవర్ధన్ డిమాండ్ చేశారు.

## ఘనంగా దేవాలయం ఏర్పాటు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** గూడూరు మండలం చిన్న ఆకుల మన్నడు గ్రామంలో సోమవారం ఉదయం నూతన సీతారామాలయం ధ్వజస్తంభం విగ్రహాల ఏర్పాటు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉదయం విశ్వక్షణ పూజ పుణ్యావాహన కుంభారాధన నిత్య హోమము రత్నాన్యాసము దాతృన్యాసము విగ్రహాస్థాపన చేసి 10:30కు ధ్వజస్తంభ స్థాపన శిఖర ప్రతిష్ఠ పూర్ణాహుతి నిర్వహించారు. నూతన ఆలయంలో సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలను ఆకులమన్నాడు కాపరస్తులు బొమ్ము రాఘవరావు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 15 నుండి ప్రతిరోజు కార్యక్రమాలు నిర్వహించి ఆదివారం రాత్రి గ్రామంలో నూతన విగ్రహాలను ఊరేగించారు. సోమవారం మధ్యాహ్నం భారీగా అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. బూరగడ్డ ప్రసాద్ ధర్మపత్ని వీరరాఘవమ్మ దంపతులుచే విగ్రహా ప్రతిష్ఠ నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటికి ఆడపడుచులు ఆహ్వానించి చీరలు పసుపు కుంకుమ ఇచ్చారు. నూతన దేవాలయ సందర్శనం కోసం గూడూరు పెదన చుట్టుపక్క ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి జై శ్రీరామ్ నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో గూడూరుఎం.పి.పి సంగామధుసుధనారావు, గుంటుపల్లి రంగనాయుకులు, నూకల రాంబాబు రాధా దంపతులు, మచిలీపట్నం చెందిన న్యాయవాది లంకిశెట్టి బాలాజీ వనజ దంపతులు, బొమ్ము ప్రభు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన మచిలీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** సాధారణ బదిలీలో భాగంగా కృష్ణాజిల్లాకు బదిలీపై వచ్చిన నూతన మచిలీపట్నం సబ్ డివిజన్ డిఎస్పి మహమ్మద్ అబ్దుల్ సుభాన్ సోమవారం జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మిని జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. 1991 సంవత్సరం సబ్ ఇన్స్పెక్టర్గా పోలీస్ శాఖ లోకి ప్రవేశించి పదోన్నతులు పొంది వివిధ విభాగాల్లో పనిచేసి ప్రస్తుతం నెల్లూరు ట్రాఫిక్ విభాగం నుండి బదిలీల్లో భాగంగా మచిలీపట్నం సబ్ డివిజనల్ డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. మచిలీపట్నం సబ్ డివిజన్ డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సుభాన్ కి ఎస్పీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసి, ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కార్యచరణ రూపొందించాలన్నారు. దానికి తగిన విధంగా సిబ్బందిని సంసిద్ధులుగా చేయాలని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నేర చరిత్ర కలిగిన వారిపై ప్రత్యేక దృష్టి కేటాయించేలా చర్యలు చేపట్టాలన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



**నందిగామ, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీ చైతన్య ఏసీ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాలలో అత్యధిక పర్సంటైల్ సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి, సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని చెప్పారు. జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాలలో అత్యధిక పర్సంటైల్ సాధించిన విద్యార్థులు వీసం శివలక్ష్మి (99.75), సిహెచ్ మనోజ్ఞ (98.49), ఎం దుర్గా సాయి కార్తీక్ (98.48), ఎన్.హర్షవర్ధన్ బాలు (98.01) లను ప్రత్యేకంగా అభినందిస్తునట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఉత్తమ విద్యాబోధన అందిస్తున్న చైతన్య కళాశాల యాజమాన్యాన్ని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో చైతన్య కళాశాల ప్రిన్సిపల్, డైరెక్టర్, అకాడమిక్ డైరెక్టర్, స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మానవ మెదడుపైన విస్తృత స్థాయిలో పరిశోధనలు జరగాలి - కోనేరు సత్యనారాయణ



మంగళగిరి,మేజర్ న్యూస్: కెఎల్ డీమ్డ్ యూని వర్శిటీ వడ్డేశ్వరం పారిస్ బ్రెయిన్ ఇన్‌స్టిట్యూట్, ఫ్రాన్స్‌లోని సోర్బోన్ యూనివర్శిటీలు కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్న ఇండియా–పారిస్ జాయింట్ సదస్సును సోమవారం నాడు స్థానిక వడ్డేశ్వరంలోని కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ ప్రాంగ ణంలో ఘనం ప్రారంభించారు.ఎక్స్ ప్లెయిన్బుల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ ఫర్ అండర్‌స్టాండింగ్ హ్యూమన్ బ్రెయిన్ మరియు రిలేటెడ్ డిజార్డర్స్' అనే పేరుతో నిర్వహించిన ఈ సదస్సుకు కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ప్రొఫెసర్ డాక్టర్ కెఎస్.జగన్నాధరావు కన్వీనర్ గా వ్యవహిరంచి ఫ్రాన్స్ లోని పారిస్ బ్రెయిన్ ఇన్‌స్టి ట్యూట్‌కు చెందిన డాక్టర్ డేనియల్ రాకోసియాను, ఫ్రాన్స్‌లోని సోర్బోన్ విశ్వవిద్యాలయా నికి చెందిన డాక్టర్ అలెగ్జాండర్ ఎస్కార్ట్యుల్ ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరు కాగా ఐఐటీ–ముంబై డైరెక్టర్ డాక్టర్ సుభాసిస్ చౌధురి, బెంగళూరులోని నిమ్ హాన్స్ డైరెక్టర్ డాక్టర్ ప్రతిమ మూర్తిలు గౌరవ అతిథులుగా హాజరయి ప్రసంగించారు. అధ్యక్షోప న్యాసం చేసిన కోనేరు సత్యన్నారా యణ మాట్లాడుతూ మానవ మెదడు పనితీరు పైన ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా పలురకాల పరిశోధనలు జరుగుతున్నాయని అన్నారు. అయితే మెదడు పనితీరుతో పాటు మెదడులో తలెత్తే ఆయా సమ స్యలను గుర్తించడంతో పాటు వాటి పరిష్కారానికి ఆధునిక సాంకేతికతను జోడించాల న్నారు. కృత్రిమ మేథస్సును ఉపయోగించడం ద్వారా మెదడు పనితీరును మెరుగు పరిచే దిశగా పరిశోధనా ఫలితాలను సాదించాలని కోరారు. మనుషుల్లో మానసిక సమస్యలు తలెత్తిన సందర్భంలో ఇతర దేశాల వారు వెంటనే నిపుణులను సంప్రదించి మానసిక సమస్యలను అధిగమించడానికి ప్రయత్ని స్తుంటే భారతదేశంలో మానసిక ఆరోగ్యం గురించి చర్చించడానికి కూడా సాదారణ ప్రజలు ముందుకు రాకపోవడం దురదృష్టమన్నారు.మానసిక అనోరో గ్యం అనేది ఒక సాదారణ సమస్యగా భారతీయులు గుర్తించడంలేదన్నారు. దానిపైన ప్రజలకు అవగా హన కల్పించాలన్నారు. ఐఐటీ–ముంబై డైరెక్టర్ డాక్టర్ సుభాసిస్ చౌధురి మాట్లాడుతూ మెషిన్ లెర్నింగ్ యొక్క పరిణామం మరియు న్యూరోడె జెనరేటివ్ డిజార్డర్స్ నిర్ధారణ మరియు చికిత్సలో దాని పాత్ర గురించి ప్రసంగించారు.బ్రియాన్ ఇమేజింగ్,జెనోమిక్ అనాలిసిస్ మరియు డ్రగ్ డిస్కవరీ అండ్ డెవలప్‌మెంట్‌లో కృత్రిమ మేథస్సు,మెషిన్ లెర్నింగ్ సంభావ్య పాత్రపై డాక్టర్ ప్రతిమా మూర్తి తన ప్రసంగాన్ని అందించారు. కృత్రిమ మేథస్సు,మెషిన్ లెర్నింగ్ భవిష్యత్తులో వైద్య రోగనిర్ధారణలో విప్లవాత్మకంగా మారుతుం దని ఆమె నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమంలో వర్శిటీ వైస్ ఛాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారధి వర్మ, ప్రొ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్,డాక్టర్ ఎన్. వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కే. సుబ్బారావు,అన్ని విభాగాల డీన్లు,విభాగాధిపతులు, నిమ్హాన్స్‌కు చెందిన డాక్టర్ రోజ్ డాన్ భరత్,ప్రొఫెసర్.నాడేగే రోచె–లాబార్బే,యూనివర్సిటీ డి సీన్,ఫ్రాన్స్, ప్రొఫెసర్ సెంథిల్ కుమారన్,ఎయిమ్స్,న్యూఢిల్లీ, ఎస్తేర్ కోజ్లోవ్స్కి,పారిస్ బ్రెయిన్ ఇన్స్టిట్యూట్, ఫ్రాన్స్ నుండి డాక్టర్ రాహుల్ గౌరవ్, బెంగళూరులోని డాక్టర్ రమేష్ కెస్తూర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య ద్వారానే సమసమాజ స్థాపన

గుంటూరు, మేజర్ న్యూస్ : విద్య ద్వారానే సమ సమాజ స్థాపన సాధించవచ్చు అని నేటి పోటీ ప్రపంచంలో నిలబడగలిగేందుకు మెరుగైన విద్యను ప్రభుత్వం గురుకుల పాఠశాల ద్వారా ఉన్నతమైన విద్యను అందిస్తున్నామని ఎమ్మెల్సీ, మాజీ డి.ఐ.జి చంద్రగిరి యేసు రత్నంఅన్నారు. డాక్టర్ రంజన్ బాబు మరియు డాక్టర్ స్వర్ణలత దేవి ఫౌండేషన్ ఐదవ వార్షికోత్సవ సందర్భంగా ఆంధ్ర తెలంగా ణాలో కార్డ్స్ సంస్థ బాలబాట్ల ద్వారా ఉత్తమ సేవలు అందించిన తొమ్మిది మంది బెస్ట్ సోషల్ సర్వీస్ చేసిన వారిని గుర్తించటం అభినందనీయమని ఆయన అన్నారు. స్థానిక సంతోష్ నగర్ ఆర్నాల్డ్ పోలీసు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి డాక్టర్ రంజాన్ బాబు లక్షలాది మంది పేద ప్రజలకు ఉచితంగా అందించి అభివృద్ధి చేశారని నేను కూడా వారి విద్యార్థినే అని అన్నారు. ఫౌండేషన్ ట్రెజరర్ ఎం సత్యవాణి అధ్యక్షత వహించి మాట్లాడుతూ డాక్టర్ రంజాన్ బాబు ఆలోచన విధానాన్ని గ్రామాలలో ముందుకు తీసుకువెళ్లిన నిష్ణాతులకు ఈ అవార్డ్స్ అందిస్తున్నామని అణగారిన వారికి సేవ చేయడమే తమ లక్ష్య మని ఆమె అన్నారు. విశిష్ట అతిథి వెడ్స్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఎం సులతాదేవి మాట్లాడుతూ జాతీయస్థాయిలో బడుగు బలహీన వర్గాల పిల్లల విద్యాభి వృద్ధి కోసం డాక్టర్ రంజాన్ బాబు బాల బాటలు స్థాపించి రెండు లక్షల మంది విద్యార్థిని విద్యార్థులకు ఉచిత విద్యను అందించారని ఈ ఫౌండేషన్ తన తల్లిదండ్రుల పేరిట స్థాపించిన డాక్టర్ ఫ్రాంక్ విశ్వనాథ్ ఆలోచన అభినందనీ యమని ఈ ఫౌండేషన్ ద్వారా పేదలకు సేవ చేయువారు ఇంకా ముందుకు సాగాలని అని అన్నారు అన్నారు. ఈ అవార్డ్స్కు తెలంగాణ నుండి కే ప్రియాంక కే సత్యవతి బి బాబురావు ఎంపిక



కాగా , ఆంధ్ర నుంచి టి ప్రసాద్ డి సుబ్బారావు వై అన్నపూర్ణ ఎస్ సౌజన్య ఎం మహిమ పావురం తదితరులు ఎమ్మెల్సీ చంద్రగిరి యేసు రత్నం అవార్డ్స్ అందించారు. అనంతరం డాక్టర్ రంజన్ బాబు మరియు డాక్టర్ దేవి ఫౌండేషన్ వ్యవస్థా పకులు చైర్మన్ డాక్టర్ ఫ్రాంక్ విశ్వనాథ్ మాట్లా డుతూ సమాజంలో పేద వర్గాల పిల్లలకు విద్యా సేవలు వారికి మంచి బాట వారి సేవకు ప్రతి ఫలంగా ప్రోత్సకారంగా ఈ అవార్డు ప్రధానం చేయడమే తమ ఫౌండేషన్ ఆ ఆశయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్డ్స్ సంస్థ డైరెక్టర్ కె మేరీ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్ సాహితీ రత్నకవి పూర్ణ ప్రజ్ఞాచారి రేడియో రంజన్ డిప్యూటీ డైరెక్టర్ అనిత బాలబాట డీడీలు సుబ్బారావు శ్రీనివాసరావు సువర్ణ రాజు సాంబశివరావు బేబీ పుష్పలత తదితరులు పాల్గొని ప్రసంగించారు. శుభ కార్యక్రమం నందు ముందు దళిత చైతన్య గీతాలు సభను ఆకట్టుకు న్నాయి. ఎం సత్యవాణి వందన సమర్పణతో అవార్డ్స్ కార్యక్రమం ముగిసింది.

# కెఎల్ యులో ప్రారంభమయిన కోనేరు లక్ష్మయ్య స్మారక ట్రోఫీ - 2024



మంగళగిరి,మేజర్ న్యూస్: కోనేరు లక్ష్మయ్య స్మారక ట్రోఫీ– 2024 క్రీడలను సోమవారం నాడు కెఎల్ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో మాజీ భారత కబడ్డీ జట్టు క్రీడా కారుడు,విజయవాడ రైల్వే ఉద్యోగుల సంక్షేమ అధికారి అర్జునరావు నక్కల ముఖ్య అతి థిగా హాజరయి క్రీడలను ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం కోనేరు లక్ష్మయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనేరు లక్ష్మయ్య స్మారక ట్రోఫీని 2012 వ సంవత్సరం నుండి ప్రతీ ఏటాజ రుపుతున్నామన్నారు.ఈ ఏడాది ఈ నెల19 నుండి 21వరకు నిర్వహించ నున్నట్లు తెలిపారు.ఈ క్రీడలకు ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ,కేరళల వంటి ఐదు రాష్ట్రాల నుండి సుమారు 480 మంది క్రీడాకా రులు ఈ క్రీడల్లో పాల్గొంటున్నారని అన్నారు. క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు అన్ని రకాల వసతులను ఏర్పాటు చేశామ న్నారు.తొలిరోజు బ్యాడ్మింటన్ సింగిల్స్ స్త్రీ, పురుషులు,బ్యాడ్మింటన్ సింగిల్స్ మహిళలు,ఖో–ఖో, బాస్కెట్ బాల్ తదితర క్రీడలు ప్రారంభమ య్యాయి. అయితే ఇంకా కబడ్డీ,పురుషులు, ఖో–ఖో మహిళలు, హ్యాండ్‌బాల్, చదరంగం పురుషులు మరు మహిళలు, బ్యాడ్మిం టన్ సింగిల్స్ పురుషులు పలు రకాల క్రీడలు మంగళవారం,బుదవారం నాడు జరుగుతాయని క్రీడల అసోసియేట్ డీన్ డాక్టర్ కె.హరికిషోర్ తెలిపారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరయిన అర్జునరావు నక్కల ను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో విశ్వవి ద్యాలయం వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసార దివర్మ, ప్రొ వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కే. సుబ్బారావు,విద్యార్ధి సంక్షేమ విభాగాధిపతి సిహెచ్.హనుమంతరావు,డీన్ సలహా దారులు డాక్టర్ హబీబుల్లాఖాన్,క్రీడల అసోసియేట్ డీన్ డాక్టర్ కె.హరికిషోర్,వ్యాయామ ఉపాద్యాయు లు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ను అవమానిస్తే, పుట్టగతులుండవ్

తుళ్లూరు మేజర్ న్యూస్ : రాజకీయ వ్యామోహంతో, పదవుల పాకులాట లో పడి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను అవమానిస్తే పుట్టగతులుండవు అని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య ప్రభుత్వ న్యాయ సలహాదారు జూపూడి ప్రభాకరరావును హెచ్చరించారు. సోమవారం ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. 'మాకు డబ్బులు మాత్రమే ముఖ్యం, అంబేద్కర్ పేరు ముఖ్యం కాదంటూ' జూపూడి చేసిన వ్యాఖ్యలు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు తీరని ద్రోహం చేసినట్లే అని, దళితుల ఆత్మగౌరవాన్ని అగౌరవపర్చటమే అని అభివర్ణించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విదేశీ విద్య పేరును మార్చి, జగన్ వీదేశీ విద్యా కానుకగా సిఎం పేరు పెట్టుకోవడం పూర్తిగా ఆక్షేపనీయమని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఊడిగం చేసే ఆలోచనలు జూపూడికి ఉంటే, ఆయన ఇంట్లో గుమస్తాగానో, వాలంటీర్ గానో చేరి సేవలు అందించవచ్చని సలహా ఇచ్చారు. రాష్ట్రంలో దశాబ్దాలుగా అమలులో ఉన్న 27 రకాల సంక్షేమ పథకాలను పూర్తిగా నిలిపివేసి, చట్టబద్ధమైన ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దళిత, గిరిజనులకు తీరని అన్యాయం చేశారని చెప్పారు. దళితుల ఆర్థిక చేయూత కోసం ఇచ్చే బ్యాంకు లింకేజీ రుణాలు, కార్పోరేషన్ ద్వారా ఇచ్చే రుణ సహాయం, భూమి కొనుగోలు పథకం తుదకు కులాంతర వివాహాల ప్రోత్సాహాలు కూడా లేకుండా చేశారన్నారు. మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్ ను, మాస్క్ పెట్టుకోనందు చీరాల కిరణ్ బాబు ను పోలీసులు కొట్టి చంపిన విషయం జూపూడికి గుర్తు లేదా? అంటూ ప్రశ్నించారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యంను నేనే చంపాను'అంటూ ప్రకటించిన ఎమ్మెల్సీ అనంతబాబు ముఖ్యమంత్రి వెంట బస్సుల్లో, సభల్లో ఊరేగుతున్న విషయాన్ని మరిచిపోయారా? అంటూ నిగ్గదీశారు. దళితుల చెవుల్లో పూలు పెట్టినా వినేందుకు ఎవ్వరూ సిద్ధంగా లేరని, కాలం చెల్లిన కాసులలో జూపూడి కూడా ఒకరని, ఇలాంటి వినాయకుల వలన దళితులకు ఎలాంటి ఉపయోగం కూడా లేదని తేల్చేశారు. వెంటనే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు క్షమాపణలు చెప్పి, చేసిన తప్పుడు వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని బాలకోటయ్య డిమాండ్ చేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన. చిల్లపల్లి శ్రీనివాసరావు



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండలం ఈ మని గ్రామంలో నీ ఫంక్షన్ హాల్ లో జరిగిన రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గం ఇన్చార్జి. చి ల్లపల్లి శ్రీనివాసరావు ఆశీర్వదించారు. నూతన వధూవరులను శ్రీనివాసరావు దుగ్గిరాల మండల అధ్యక్షులు పసు పులేటి శ్రీనివాసరావు ,తుమ్మపూడి నరసింహారావు సాయి కృష్ణ, మేకల సాయి, బుజ్జి ,శ్రీధర్, శీను తదితరులు ఉన్నారు పాల్గొన్నారు.

# జిల్లా బాలోత్సవంలో తృతీయ బహుమతి పొందిన విష్ణు ప్రియ ను అభినందిస్తున్న హెచ్ఎం శోభా దేవి



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : జిల్లా బాలోత్సవం మూడవ పిల్లల పండుగ. లోజరిగిన పోటీల్లో దుగ్గిరాల గ్రామం లోని జిల్లా పరిషత్ గర్ల్స్ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న గొర్రెపాటి విష్ణు ప్రియ తృతీయ బహుమతి పొందినట్లు పాఠశాల హెచ్ఎం శోభా దేవి సోమవారం తెలిపారు. గుంటూరులోని హిందూ కళాశాల ప్రాంగణంలో జరిగిన పోటీలలో మూడో స్థానం పొందిన విష్ణు ప్రియ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభాదేవి ,ఉపాధ్యాయుల బృందంతో పాటు పాఠశాల విద్యార్థులు తదితరులు అభినందించారు.

## ప్రజలు పవన్ కల్యాణ్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : వైసీపీ అరాచక పాలనతో రాష్ట్రం ముప్పైఏళ్లు వెనక్కిపోయిందని , ప్రజలు పవన్ కల్యాణ్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ అన్నారు. జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా 54 వ డివిజన్ అధ్యక్షుడు యజ్జు రాజేష్ ఖన్నా ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ నగర్ , కళాకారుల కాలనీల్లో పర్యటించారు. పెద్దఎత్తున మహిళలు నేరేళ్ళ సురేష్ కు అడుగడుగునా హారతులిస్తూ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రచ్చబండ ఏర్పాటు చేసి ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ వైసీపీ పాలనపై ప్రజల్లో తీవ్రస్థాయిలో ఆగ్రహావేశాలు నెలకొన్నాయన్నారు. సంక్షేమ పథకాలతో ఇచ్చేది పది రూపాయలు పన్నుల రూపంలో వసూలు చేసేది వంద రూపాయలన్న విషయాన్ని ప్రజలు గ్రహించారన్నారు. కరెంట్ బిల్ వస్తుందంటే చాలు ప్రజల గుండె గుబేల్ అంటుందని ధ్వజమెత్తారు. ఎన్నడూ లేనివిధంగా నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటాయని దుయ్యబట్టారు. ప్రజలు వైకాపా పాలన నుంచి విముక్తిని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. స్వచ్ఛమైన పాలన కోసం జనసేన టిడీపీ ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను నేరేళ్ళ సురేష్ కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు రత్తయ్య, బిట్రగుంట మల్లికా, వీరిశెట్టి సుబ్బారావు ,త్రిపుర, ఉపాధ్యక్షులు భారీగా చంద్రశేఖర్, శ్రీనివాసరావు, చౌక్కా అనసూయ, జగ్గా శేషగిరి, రాజనాల నాగలక్ష్మి ,కోయిలగుంట భవాని ఈశ్వర్ ,గంటా సాయి కృష్ణ, టిడిపి వార్డు ప్రెసిడెంట్ ఆనంద్, కార్పొరేటర్ అభ్యర్థి చిట్టెం సింధు, వీరమహిళలు, జనసైనికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఆర్ వి ఆర్ అండ్ జేసీ అధ్యాపకునికి డాక్టరేట్



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ : నూతన పరిశోధనలు నాణ్యతతో కూడిన బోధనాసరళికి సులభతరమవుతుందని ఆర్ వి ఆర్ అండ్ జెసీ కళాశాల అధ్యక్షులు డా . రా య ఁ పా టి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక చౌడవరంలోని ఆర్.వి.ఆర్ %డ% జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న సాదినేని రమేష్ బాబు కు విశ్వేశ్వరయ్య టెక్నాలజికల్ యూనివర్సిటీ–బెళగాని, డాక్టరేట్ ప్రధానం చేసింది. అధ్యాపక వృత్తి లో 15 సంవత్సరాల అనుభవం గడించిన శ్రీ రమేష్ బాబు, “ ఏ మినిమైచరైజెడ్ హైలీ ఐసోలేటెడ్ ఫిల్టరింగ్ అల్ట్రా వైట్ బ్యాండ్ రీకాన్ఫిగరేబల్ మైమీ యాంటెన్నా ఫర్ వైర్ లెస్ అప్లికేషన్స్” అనే అంశం పై జరిపిన పరిశోధనకు పి.హెచ్.డి ప్రధానం చేసారు. ఈ అంశం పై వ్రాసిన మూడు పరిశోధన పత్రాలు పలు అంతర్జాతీయ జర్నల్స్ లోను మరియు అంతర్జాతీయ సదస్సుల లోను సమర్పించబడినవి. ఈ పరిశోధనకు దయానంద సాగర్ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్, బెంగుళూరు కళాశాలలో ప్రొఫెస్సర్ గా పనిచేస్తున్న ఆచార్య దినేశా.పి. పర్యవేక్షకునిగా వ్యవహరించారని కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భం గా డాక్టరేట్ పట్టాను పొందిన రమేష్ బాబును సోమవారం కళాశాల సెక్రటరీ %డ% కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ అభినందించారు. తమ కళాశాలలో పి హెచ్ డి కలిగిన స్టాఫ్ మొత్తం 140 మంది వున్నారని, తమ కళాశాలలోని అధ్యాపక బృందం చేసే పరిశోధనలకు కళాశాల యాజమాన్యం ప్రోత్సహిస్తుందని కళాశాల సెక్రటరీ %డ% కరెస్పాండెంట్ గోపాల కృష్ణ, కళాశాల ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. సాదినేని రమేష్ బాబు కు అభినందించిన వారిలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్%డ%డి డైరెక్టర్ డా: కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ %డ% అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్.వి. శ్రీనివాస రావు, ఈ సి ఈ విభాగాధిపతి డా: టి రంగబాబు తదితరులున్నారు.

# అక్రమంగా తరలిపోతున్న ఇసుక

దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండలం నుండి అనునిత్యం వందలాది వాహనాల్లో ఇసుక తరలిపోతుంది .సామాన్య మానవుడు చిన్న ఇల్లు నిర్మించేందుకు వేలాది రూపాయలు పలుకుతున్న నేటి తరుణంలో మండలంలోని గ్రామాల. నుండి పగలనక రాత్రనక వాహనాల్లో ఇసుకను తరలిస్తున్నారు. గత ఏడాది వరకు స్థానిక ఎమ్మెల్యే ఆర్కే ఆధ్వర్యంలో. ఇసుక తరలిపోతుండగా ప్రస్తుతం ఎమ్మెల్యే శాసనసభ్యత్వానికి వైసీపీ పార్టీకి రాజీనామా చేసిన తదుపరి కూడా వాహనాల్లో ఇసుకను తరలిస్తున్నారు. మంగళగిరి నియోజకవర్గం ఇన్చార్జిగా చిరంజీవిని . నియమించినప్పటి నుండి ఇసుకను వాహనాల్లో ఇసుకను తరలిస్తున్నారు. ఈ మధ్యనే మండలంలోని కొందరు ప్రజాప్రతినిధులు అక్రమ ఇసుకను తరలిస్తున్నారని తక్షణమే అడ్డుకట్ట వేయాలంటూ ఇటు పోలీసులకు రెవెన్యూ అధికారులకు అర్జీ రూపంలో అందజేశారు. ఇసుకను తరలించే వ్యక్తులకు అండగా ఉన్న దేవరో అంటూ మండల ప్రజలు. కూ పీ లాగుతున్నారు. సామాన్య మానవుడు ఇసుకను కొనేందుకు. చేతులు రాక వేలాది రూపాయలు పెట్టి కొనుచుండగా. ఇసుకను అక్రమంగా ఏవిధంగా తరలిస్తున్నారని, సామాన్య ప్రజలకు తక్కువ ధరకు అందకుండా. భడా వర్గాలకు అతి తక్కువ గాను అక్రమంగా తరలించుకుపోవడంలో ఆంతర్యం ఏమిటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మంగళగిరి నియోజకవర్గ శాసనసభ్యులు రామకృష్ణారెడ్డి కనుసన్నలలో ఈ హవా నడిచేదని ఇప్పుడు అదే విధంగా ఇసుకను అక్రమంగా ఎవరు తరలిస్తున్నారనే. ప్రశ్నలు ప్రజల నోట వినవస్తున్నాయి. కాగా మండలంలో వైసిపి ప్రజాప్రతినిధుల మధ్య ఒకరికొకరు కు పొంతన లేక ఎడ ముఖం పెడ ముఖంగా వ్యవహరించడం తోపాటు వ్యక్తిగత కారణాలు చోటు చేసుకున్నాయనే వాదన బలంగా వినిపిస్తోంది. ఒక వర్గం ప్రజాప్రతినిధులు ఇసుకను తరలించే నాయకులు చెంత చేరగా మరొక వర్గం నకు అవకాశం లేకనే అక్రమ ఇసుకను కట్టడం చేయాలంటూ అధికారులకు ఫిర్యాదులు చేసినట్లు ప్రజల నోట మాట బలంగా వస్తుంది. మండలంలోని నాయకులు మధ్య సంబంధాలు లేనందున గత వారం క్రితం గ్రామంలో వైసీపీ పార్టీ కార్యాలయం ప్రారంభించేందుకు తగిన ఏర్పాట్లను మొదటి వరకు టచ్ లో లేని నాయకులపై ఆధారపడి పార్టీ కార్యాలయ ప్రారంభాన్ని. అట్ట హాసంగా నిర్వహించారు. మండల నాయకులు గ్రూపులుగా ఏర్పడడంతో బాధ్యతలను స్థానిక నాయకులకు అప్పజెప్పక పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవాన్ని దిగ్విజయం చేసే కొత్త నాయకుడిపై ఆధారపడవలసిన పరిస్థితి తల ఎత్తిన . ఎత్తిన దంటు స్వయంగా వైసిపి పార్టీ కార్యకర్తల నోట వెంట విన వస్తుంది .సార్వత్రిక ఎన్నికలకు కేవలం రెండు మాసాల వ్యవధి ఉండగా మండల నాయకులు మధ్య గ్రూప్ తగాదాలు ,మరొకవైపు మంగళగిరి నియోజకవర్గం నుండి వైసీపీ పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థిని మరో వారం రోజుల్లో ఖరారు చేస్తామనడంతో వైసిపి పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు డైలమాలో పడ్డారు. నిన్నటి వరకు గంజి చిరంజీవి పోటీ చేస్తారని పార్టీ అధిష్ఠానం చెప్పినట్లుగా చెప్పడంతో, ఇప్పటికే ప్రచారాన్ని గుడ్ మార్నింగ్ రూపంలో గంజి చిరంజీవి ఓటర్లను కలుసుకుంటూ ముందుకు పోతున్న విషయం తెలిసిందే. దీనికి భిన్నంగా అభ్యర్థిని వారంలో ఖరారు చేస్తామనడంతో అభ్యర్థి మార్పుతో పాటు మండలంలో వైసీపీలోని గ్రూప్ తగాదాలు వలన అక్రమంగా తరలించే ఇసుకపై. మండల ప్రజల దృష్టి పడింది. ఒక వర్గం బాహాటంగా పోలీసులు ఫిర్యాదు చేయగా మరొక వర్గం సైలెంట్ గా. ఉండడంతో పార్టీకి ఏమవుతుంద నే విషయాలు బయటకి విన వస్తున్నాయి. ఏది ఏమైనా ఇటు పార్టీ ప్రతిష్టతో పాటు అక్రమంగా తరలించే ఇసుకపై నిఘా వేసి ఇసుకను తరలించే వ్యక్తులు వెనుక ఉన్న నాయకులు పై కాస్తంత చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు వైసిపి పార్టీ కార్యకర్తలు పదేపదే కోరుకుంటున్నారు.

# ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధం - కోవెలమూడి రవీంద్ర




గుంటూరు, మేజర్ న్యూస్ : వచ్చే ఎన్నికల్లో ఫ్యాను రెక్కలు విరిచెయ్యడానికి జనం కసితో సిద్ధంగా ఉన్నారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర పేర్కొన్నారు. సోమవారం గుంటూరు జిల్లా టీడీపీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ.... ఎవరిది అభివృద్ధి పాలనో.. ఎవరిది విధ్వంస పాలనో ప్రజలకు తెలుసు.. బూటకపు ప్రసంగాలు కాదు... దమ్ముంటే వైసీపీ నాయకులు బహిరంగ చర్చకు రావాలి? ఎవరి పాలన స్వర్ణయుగమో...ఎవరి పాలన రాతి యుగమో తేల్చేద్దాం రాష్ట్ర అభివృద్ధిపై చర్చించేదుకు వైసీపీ నాయకులకు దమ్ముందా? అని ప్రశ్నించారు జగన్ సిద్ధం అని సభలు పెట్టి...అశుద్ధం మాటలు చెపుతున్నాడు 2019లో ప్రజలు ఇచ్చిన ఒక్క చాన్సే జగన్ కు రాజకీయంగా చివరి చాన్స్ ఓటమి భయంతో బదిలీలు అంటూ 77 మందిని జగన్ మడతపెట్టాడు మిగిలిన వాళ్లను 50 రోజుల్లో ఇక జనం మడత పెడతారు అని రవీంద్ర విమర్శించారు. రూ.10 ఇచ్చి రూ.100 దోచిన జగన్ సంక్షేమ గురించి చెప్పడమా? రాష్ట్రంలో ఏ మూల చూసినా అభివృద్ధి లేదు... ఏ ఊరుకెళ్లినా వైసీపీ పాలనలోని 5 ఏళ్ల విధ్వంసం కనిపిస్తోంది వందల కోట్లు ఖర్చు చేస్తూ....అధికార దుర్వినియోగంతో సిద్ధం అని సభలు పెడుతున్నారు. జగన్ నోటి నుంచి వచ్చేవి అన్నీ అసత్యాలు, బూటకపు ప్రసంగాలు, తప్పుడు ప్రచారాలు రూ.10 ఇచ్చి రూ.100 దోచేయడం జగన్ సంక్షేమం. సహజ వనరుల దోపిడీతో, స్కాం కోసమే స్కీం పెట్టాడు. అని ధ్వజమెత్తారు. దేశంలో అత్యంత ధనిక ముఖ్యమంత్రి గా మారిన జగన్ కు పేదల జీవితాల గురించి మాట్లాడే అర్హత ఎక్కడిది. అన్ని వర్గాలను మోసం చేసి జగన్సామాజిక ద్రోహం చేస్తున్నారు. సామాజిక న్యాయం అనే పదం పలికే అర్హతే జగన్ రెడ్డికి లేదు. రాయలసీమలోని 52 నియోజకవర్గాల్లో ప్రయాణికులను ఇబ్బంది పెట్టి ఆర్.టి.సి, స్కూల్ బస్సుల్ని లాక్కొని జనాన్ని బలవంతంగా రాప్తాడు సభకు తరలించారు. సభ నిజంగా సక్సెస్ అయ్యి ఉంటే జగన్ రెడ్డి రౌడీ గ్యాంగ్ వార్తలు కవర్ చేసే మీడియా సిబ్బందిపై ఫ్రస్టేషన్ తో దాడులు ఎందుకు చేశారు అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికలు నిజమైన పెత్తందారు జగన్ కు 5 కోట్ల ప్రజలకు మధ్య యుద్ధం. తప్పదన్నారు. టీడీపీ తెచ్చిన 120 సంక్షేమ పథకాలను జగన్ రెడ్డి రద్దు చేశారు. ఎస్.సి., ఎస్టీ, బీసీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్ల రూపాయలు దారి మళ్లించారు. చంద్రబాబు పేరు పేరు చెబితే దళితులకు ఇచ్చిన సబ్ ప్లాన్ నిధులు, ఇన్నోవా కార్లు, నిరుద్యోగ భృతి, 1.50 లక్షల టీచర్ పోస్టులు, రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ, పసుపు కుంకుమ, చంద్రన్న బీమా, అమరావతి, 16 లక్షల కోట్ల పెట్టుబడులు, 10 లక్షల ఉద్యోగాలు, పోలవరం గుర్తుకు వస్తాయి. జగన్ రెడ్డి పేరు చెబితే బాబాయిపై గొడ్డలి వేటు, కోడికత్తి శీను, ప్రభుత్వ టెర్రరిజం, క్విడ్ ప్రోకో, ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియా గుర్తుకొస్తాయి. జగన్ పేరు చెపితే అధిక ధరలు, పన్నులు, ఛార్జీల పెంపు, అప్పులు, బాదుడు, మోసాలు, దొంగ ఓట్లు, హింసా రాజకీయాలు గుర్తుకువస్తాయి. ఇరిగేషన్ ప్రాజెక్టులను రివర్స్ చేసి, రైతుల సబ్సిడీల నిలిపివేసిన జగన్ కు అసలు రాయలసీమలో సభ పెట్టే అర్హతే లేదని రవీంద్ర విమర్శించారు.

# మార్చి 9న జరిగే మెగా జాతీయ లోక్ అదాలత్ ను జయప్రదం చేయండి

పొన్నూరు మేజర్ న్యూస్ : మార్చి 9న జరిగే మెగా జాతీయ లోక్ అదాలత్ ను జయప్రదం చేయాలని జిల్లా జడ్జి ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పార్థసారథి కోరారు. జాతీయ లోక్ అదాలత్ లో పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించుకునేందుకు పొన్నూరు బార్ అసోసియేషన్ సభ్యులు పోలీసు అధికారులతో సోమవారం స్థానిక అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి పార్థసారథి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న బ్యాంకు కేసులు ,పి ఎల్ సి లు క్రిమినల్, సివిల్ కేసులు, పరిష్కరించదగ్గ కేసులు కక్షిదారులతో మాట్లాడి



వ్యయ ప్రయాసలకు లోను కాకుండా తక్షణ న్యాయం కోసం ఈ అవకాశమును సద్వినియోగం చేసుకునే విధంగా సన్నద్ధం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ లీలావతి ,పొన్నూరు బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎన్ వర్ధన్ రావు, షేక్ బాజీ సాహెబ్, కోర్టుల సూపరిన్టెండెంట్లు హరీష్, కిషోర్, పొన్నూరు మండల న్యాయ సేవాధికార సంస్థ టైపిస్టు వెంకట్, పొన్నూరు అర్బన్ ,రూరల్ సిఐలు భాస్కర్, వై కోటేశ్వరరావు అడ్వకేట్లు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు డిమాండ్ల సాధన కోసం ఏపీ జెఏసి ఆధ్వర్యంలో జరిగే చలో గుంటూరు జయప్రదం చేయండి



పొన్నూరు మేజర్ న్యూస్ : ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్ల సంఘాల ఐక్య యూనిట్ ఆధ్వర్యంలో ఈనెల 20న గుంటూరులో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పొన్నూరు మండల ఏపీ టి ఎఫ్ అధ్యక్షులుఎం. ఎం. ఖుద్దుస్ పిలుపునిచ్చారు . మంగళవారం ఉదయం 10 గంటలకు వెంకటేశ్వర కళ్యాణమండపం వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ సాగుతుందని అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 15 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు పెన్షనర్లు, కాంట్రాక్, ఔట్సోర్సింగ్ ఎన్.ఎం.ఆర్. డైలీ ఫుల్ టైమ్ వర్కర్స్ పనిచేస్తున్నారని,ప్రతి ఉద్యోగికి ఆర్థిక మరియు ఆర్థికేతర సమస్యలు ఉన్నాయన్నారు. 12వ పి.ఆర్.సి. కమీషన్ వేసినప్పటికీ నేటికి ఏ మాత్రం ప్రగతి లేదని వారు వాపోయారు. సంఘాలతో చర్చించి, జిల్లాల పర్యటనలు, ఉద్యోగుల నుండి సమాచారాన్ని సేకరించి అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదికను సమర్పించుటకు చాలా గడువు కావాల్సివుంటుందని, గత సంవత్సరం జూలై 1 నుండి 12వ పి.ఆర్.సి. అమలు కావలసి ఉండగా ఇప్పటివరకు అమలు కు నోచుకోలేదన్నారు. విపరీతంగా ధరలు పెరిగి నందున తక్షణమే మధ్యంతర భృతి (0.05) 30% తక్షణమే ఉద్యోగులకు అందజేయాలని వారు డిమాండ్ చేశారు.అదేవిధంగా ఉద్యోగులు తమ పి.యఫ్., ఎ.పి.జి.యల్.ఐ. లోన్స్, పార్ట్ ఫైనల్స్ దరఖాస్తు చేసుకున్నా నెలల తరబడి పెండింగ్ ఉన్నాయని, సరెండర్ లీవ్ అయినా క్యాష్మెంటు, మెడికల్ రీయంబర్స్మెంటు, 11వ పి.ఆర్సి, డి. ఎ బకాయిలు ఉద్యోగుల టి.ఎ & డి.ఎ బకాయిలు సంవత్సరాల తరబడి పెండింగులో ఉన్నాయని వారు వాపోయారు. తక్షణమే ఇరవై ఐదు వేల కోట్ల రూపాయల బకాయిలను చెల్లించాలని వారు డిమాండ్ చేశారు .అనేకసార్లు ప్రజా ప్రతినిధులు, ఎ.పి. సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాలు, గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశాల్లో ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్ళినప్పటికీ ఫలితం మాత్రం శూన్యమన్నారు .కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించే విషయంలోనూ నేటికీ ఒక స్పష్టత రాలేదని వారు వాపోయారు. ఉద్యోగ నియమకమైన వారందరినీ క్రమబద్ధీకరించాలని, డిపార్ట్మెంట్ వారీగా ఉన్న సమస్యలు అధికంగా ఉన్నాయి. రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఉమ్మడి సమస్యల పరిష్కారం కోసం తాలూకా కేంద్రంలో 200 మందితో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తు ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం కాకుండా పై సమస్యలను పరిష్కరించాలని , మధ్యంతర భృతి (ఐ.ఆర్) 30% తక్షణమే ప్రకటించి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి మల్లంపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణాలు పాటించకుండా మంచి నీరు విక్రయిస్తే కఠిన చర్యలు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ప్రజారోగ్యానికి భంగం కల్గిస్తూ నిర్దేశిత ప్రమాణాలు పాటించకుండా నీటి విక్రయాలను చేసే మినరల్ వాటర్ ప్లాంట్ ల పై కఠిన చర్యలు తప్పవని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. నగర కమిషనర్ ఆదేశాల మేరకు సోమవారం ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, పోలీసులు సంయుక్తంగా నిబంధనలు ఉల్లంఘించినట్లు రీజినల్ ల్యాబ్ గుర్తించిన మినరల్ వాటర్ ప్లాంట్‌లను సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో పలు ప్రాంతాల్లో అనధికార, ప్రమాణాలు పాటించని అనేక వాటర్ ప్లాంట్ లు ఉన్నాయని, ఇటీవల గుంటూరు మెడికల్ కాలేజిలోని రీజినల్ ల్యాబ్ కొన్ని ప్లాంట్ ల్లో శ్యాంపిల్స్ సేకరించిందని తెలిపారు. శ్యాంపిల్స్ లో తొలుత శ్రీనగర్ లోని సాయి ఫ్లేవర్స్ వాటర్ ప్లాంట్, కాకుమానువారితోటలోని బ్లూ డ్రాప్స్, శారదా



కాలని మెయిన్ రోడ్ లోని శ్రీ తేజశ్రీ ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్, ఐపిడి కాలని మెయిన్ రోడ్ లోని లిల్లీ మినరల్ వాటర్ ప్లాంట్, అనురాధ వాటర్ ప్లాంట్, ఎన్జిఓ కాలని సప్తగిరి ఎంటర్ ప్రైజెస్ లను సోమవారం సీజ్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ శ్రీనగర్ పర్యటన సమయంలో కూడా స్థానికులు శ్రీనగర్ లోని మినరల్ వాటర్ ప్లాంట్ నుండి విక్రయిస్తున్న నీరు అనారోగ్యాలకు కారణం అవుతుందని ఫిర్యాదు చేయగా, స్పందించిన కలెక్టర్ సదరు ప్లాంట్ ను సీజ్ చేయాలని ఆదేశించారని తెలిపారు. నగరంలో నిర్దేశిత ప్రమాణాలను పాటించని వాటర్ ప్లాంట్‌లపై దాడులు కొనసాగుతాయని, ప్రజారోగ్యానికి భంగం కల్గించే ప్లాంట్ ల పై కఠిన చర్యలు ఉంటాయన్నారు. వార్డ్ సచివాలయాల వారిగా అధికార, అనదికార మినరల్ వాటర్ ప్లాంట్ ల వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు. దాడుల్లో సిఎంఓహెచ్ డాక్టర్ ఆషా, ఎంహెచ్ఓ మధుసూదన్, ఏసిపి అజయ్ కుమార్, టిపిఎస్ సువర్ణ కుమార్, రసూల్, ఎస్ఎస్ లు రాంబాబు, ఆయుబ్ ఖాన్, సోమ శేఖర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంతో నలుగురు మృత్యువాత - మన్నవ మోహనకృష్ణ



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు నగరపాలక సంస్థ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోంది. నగరం డయేరియా కోరల్లో చిక్కుకోవడంతో ప్రజలు ప్రాణభయంతో కాలం వెళ్లదీస్తున్నారు. కలుషిత నీటితో ప్రజల ప్రాణాలు పోతున్నా ప్రభుత్వం గానీ, అధికారులు గానీ ఇంతవరకు సమస్య మూలాలపై దృష్టి సారించకపోవడం దుర్మార్గమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. దాహం వేసి గొంతు తడుపుకోవడానికి నీరు తాగాల్సి వస్తే ఎక్కడ ఆస్పత్రుల్లో చేరాల్సి వస్తుందేమోనని భయపడుతున్నారంటే నగరంలో పరిస్థితి ఎంత అధ్వాన్నస్థితిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. వందల కోట్ల వార్షిక బడ్జెట్ ఉన్న గుంటూరు నగరపాలక సంస్థ నీటి సరఫరా విషయంలో ఎక్కడ లోపాలున్నాయో ఇప్పటివరకు గుర్తించకపోవడం విచారకరమన్నారు. ఈ మేరకు గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... కలుషిత నీటి సరఫరాతో డయేరియా ప్రభలే అవకాశం ఉందని ముందుగానే హెచ్చరించినా అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇప్పటికే నలుగురు మృత్యువాత పడటం బాధాకరమని, వాంతులు, విరేచనాలతో బాధపడుతూ గుంటూరు ప్రభుత్వాసుపత్రితో పాటు వివిధ ఆస్పత్రుల్లో చికిత్స తీసుకుంటున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరగడం తీవ్ర కలవరానికి గురిచేస్తుందన్నారు. డయేరియా లక్షణాలతో నగరంలోని శ్రీనగర్‌కు చెందిన గాజుల సూర్యనారాయణ అనే వ్యక్తి మృతి చెందారని, ఈ మరణాలన్నింటికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని, మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే సుమారు 200 మందికిపైగా ఆస్పత్రిపాలైతే వైసీపీ ప్రభుత్వం తీసుకున్న చర్యలు శూన్యమని, ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు రాజకీయాలకు అతీతంగా పాలకపక్షం వేగంగా స్పందించి చర్యలు చేపట్టాలన్నారు. వైద్యశాఖ మంత్రి విడదల రజని అసలు సమస్య లేనట్లే మాట్లాడుతున్నారని, ఇటువంటి సమయంలోనైనా రాజకీయాలు పక్కనపెట్టి బాధితుల్ని ఆదుకోవాలన్నారు. డయేరియా లక్షణాలతో చికిత్స తీసుకుంటున్న వారి కోసం ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వైద్యం అందించాలని, తాగునీటి సరఫరా విషయంలో ఏం జరిగిందో విచారణ చేపట్టాలన్నారు. తాగునీటి సరఫరా శ్యాంపిల్స్‌ను పరీక్షలకు పంపి.... ఏమైనా లోపాలుంటే వెంటనే వాటిని సరిచేయాలన్నారు. నగరంలో పలుచోట్ల తాగునీటి పైపులైన్లు మురుగునీటి కాల్వలను క్రాస్ చేస్తూ వెళుతున్న పైపులైన్లలో ఏర్పడిన లీకేజీలను గుర్తించి వాటిని తొలగించాలి. పలు కూడళ్ల వద్ద మురుగునీటి కాల్వల పక్కనే ఉన్న తాగునీటి కుళాయిలను మరోచోటకు తరలించాలి. మంచినీటి సరఫరాలో ఎన్నో లోపాలున్నట్లు ప్రాథమికంగా తేలింది. నీటిని కనీసం ఫిల్టరైజేషన్ చేయడం లేదనే ఫిర్యాదులపై దృష్టి సారించి చర్యలు చేపట్టాలని, బాధితులకు మెరుగైన వైద్యం కల్పించాలని మోహనకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు.

# కారుణ్య నియామకాపత్రాలు అందజేసిన జెడ్పీ చైర్మన్ హెనీ క్రిస్టినా



గుంటూరు మేజర్ న్యూస్: గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో సోమవారం కారుణ్య నియామకాల్లో ఒకరికి బ్యాక్ లాక్ పోస్టులలో ఇద్దరికీ నియామక పత్రాలను ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్పర్సన్ కత్తెర హెనిక్రిస్టినా నియామక పత్రాలను అందజేశారు నియమించబడిన వారిలో ఒకరు గుంటూరు జిల్లా పరిషత్తు కార్యాలయంలో మరోకరు మేడికొండూరు మండలం ఎండిఓ కార్యాలయం ఇంకొకరు వేమూరు మండలం పెరవలి లోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తారని జెడ్పీ చైర్మన్ తెలియజేశారు.

# ప్రభుత్వ మద్యం దుకాణం మేనేజర్ అరెస్ట్



గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్: అక్రమంగా మద్యం సీసాలను తరలిస్తున్న ప్రభుత్వ మద్యం దుకాణం మేనేజర్ లక్కిరెడ్డి శివరామ కృష్ణారెడ్డి ని నగరంపాలెం పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. గుంటూరు మండలం చల్లా వారి పాలెం గ్రామానికి చెందిన ఇతను గుంటూరు కంకరగుంట నందు ఉన్న గవర్నమెంటు వైన్స్ షాపు నందు సూపర్ వైజర్ గా పనిచేస్తున్నాడు. దుకాణంలో మద్యం సేసాలను ఎక్కువ మొత్తంలో తీసుకొని వాటిని ఇంటి వద్ద అధిక ధరకు విక్రయిస్తూ ఉంటాడు. నగరంపాలెం పి.యస్.ఐ రవీంద్ర నాయక్ సిబ్బందితో కలిసి స్టేషన్ పరిధిలో పెట్రోలింగు నిర్వహిస్తూ చుట్టుగుంట ఇతన్ని గుర్తించి 130 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. నగరంపాలెం సిఐ నరేష్ కుమార్ అరెస్టు వివరాలను విలేకరులకు తెలిపారు. ఎస్సై రవీంద్ర నాయక్, సిబ్బందిని అభినందించారు.

# నాసరయ్య, కోటేశ్వరశర్మ మృతి నాటకరంగానికి తీరని లోటు



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : గత 5 దశాబ్దాలుగా నాటకరంగ అభివృద్ధికి విశేష కృషి చేసిన టి.పి. నాసరయ్య, కోటేశ్వరశర్మల మృతి నాటకరంగానికి తీరని లోటని పలువురు రంగస్థల కళాకారులు నివాళ్లర్పించారు. స్థానిక అమరావతి రోడ్డు అన్నదాన సమాజ ఆడిటోరియంలో సోమవారం ఇటీవల మృతిచెందిన నాసరయ్య, కోటేశ్వరశర్మల సంతాప సభ జరిగింది. సభలో రంగస్థల నటులు వరికూటి శివప్రసాద్, వేముల మోహనరావు, కావూరి సత్యనారాయణ, ఏపూరి హరిబాబు, తూర్లపాటి రాధాకృష్ణమూర్తి, నుసుమ నాగభూషణం, యన్.వి. రమణ, డి. తిరుమలేశ్వరరావు, నాగేశ్వరరావు, సాంబశివరావు, మనోహర్, ప్రొఫెసర్ ప్రసాదరెడ్డి, నడింపల్లి హనుమంతరావు, గుడివాడ లహరి, బి.వి.యస్.ప్రసాద్ తదితరులు పాల్గొని నాసరయ్య, కోటేశ్వరశర్మలు నాటకరంగానికి చేసిన కృషిని వివరించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు.

## వివిఐటిలో " ఈ.టి.ఎల్ సాంకేతికత" పై సదస్సు



పెదకాకాని మేజర్ న్యూస్ : వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, ఎ.సి. ఎమ్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఈ.టి.ఎల్ ( ఎక్స్ట్రా ట్రాక్, ట్రాన్స్ ఫామ్, లోడ్) టెక్నాలజీ నాణ్యత, నియంత్రణ మరియు ఇంజనీర్లకు కెరియర్ అవకాశాలపై సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా బహుళజాతీయ సంస్థ" ఎస్ అండ్ పి గ్లోబల్" అసోసియేట్ డైరెక్టర్ కసెట్టి అమర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లడుతూ ఈ. టి.ఎల్ టెక్నాలజీ అనేది డేటాను పెద్దమొత్తంలొ సమీకరించి మనసు అనుకూలంగా మలచుకునీ డేటాను విశ్లేషించడానికి ఎక్కువగా ఉపయోగపడుతుందనీ తెలిపారు. ఈ సాంకేతికత ద్వారా సులభంగా మార్కెట్ డామాండ్ అంచనా, వినియోగదారుల ప్రవర్తన, కస్టమర్ ఫీడ్బ్యాక్, విక్రయ కేంద్రాలనుండి డేటా విశ్లేషణకు ఉపయోగపడు తుందని వివరించారు. ఈ.టి.ఎల్ సాంకేతికతకు మంచి ఆదరణ లభిస్తుందనీ వ్యాపార ప్రయోజనాలు అధికంగా ఉండటం వలన విస్తృత అవకాశాలు ఈ రంగంలో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిఐటి ప్రిన్సిపాల్ డా? వై. మల్లికార్జున రెడ్డి, సి.ఎస్.ఈ విభాగాధిపతి డా వి. రామచంద్రన్, అధ్యపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు సమస్యలు రానీయొద్దు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఆటో డ్రైవర్లకు ఎలాంటి సమస్యలు రానీకుండా చూడాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. స్థానిక చంద్రమౌళి నగర్లోని తన కార్యాలయంలో సోమవారం మంత్రి ఆటో డ్రైవర్ల సమస్యలపై రోడ్డు రవాణా అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాత చలాన్ల చెల్లింపు విషయంలో గడువు ఇవ్వాలని కోరారు. సిగ్నల్ వయొలేషన్ విషయంలో నిబంధనలు అనుసరించాలని, చిన్న చిన్న వాటికి కూడా జరిమానాలు విధించే పరిస్థితులు ఉండకూడదని పేర్కొన్నారు. పోలీసు, రోడ్డ రవాణా అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని తెలిపారు. గఆటో డ్రైవర్ల విషయంలో అనవసరపు ఇబ్బందులు రాకుండా చూస్తామని అధికారులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు మురళీ శ్రీనివాస్, శ్రీను, లాలూ నాయక్, మరళీ , కొండలు, శివకోటిరెడ్డి, రవి, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కిలారి ని కలిసిన తెనాలి డిఎస్పి



పొన్నూరు మేజర్ న్యూస్ : తెనాలి డివిజన్ డిఎస్పి గా నూతన బాధ్యతలు స్వీకరించిన పి రమేష్ సోమవారం పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్యను గుంటూరు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే కిలారి రోశయ్యకు పుష్పగుచ్చాలు అందించారు. డివిజన్ స్థాయిలో పోలీసు శాఖకు పేరు ప్రతిష్టలు తేవాలని ఎమ్మెల్యే కిలారి కోరారు

# ఎస్ఆర్ఎంలో ఈశ్వరీ లిబరల్ ఆర్ట్స్ స్కూల్ ప్రారంభం





అమరావతి, మేజర్ న్యూస్ : ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో సోమవారం మధ్యాహ్నం ఈశ్వరీ లిబరల్ ఆర్ట్స్ స్కూల్ ప్రారంభమైంది. యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ పి సత్యనారాయణన్ వర్సిటీ పాలకమండలి సభ్యులతో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించి స్కూల్ను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా అధ్యక్షతన జరిగిన సభలో విద్యార్థులు, ప్రొఫెసర్లను ఉద్దేశించి డాక్టర్ సత్యనారాయణన్ ప్రసంగించారు. తన తల్లి గారైన ఈశ్వరీ దేవి పేరున ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో నూతనంగా ఏర్పాటు చేసిన లిబరల్ ఆర్ట్స్ స్కూల్ లో.అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధనను కొనసాగిస్తామన్నారు. బీఎస్సీ, బీఏ చదివే విద్యార్థుల కోసం వివిధ రకాల కోర్సులను ప్రవేశ పెట్టామనీ, సైకాలజీ, ఎకనామిక్స్, ఇంగ్లీష్, హిస్టరీ వంటి సబ్జెక్టుల్లో పీహెచ్ఎ ప్రోగ్రామ్స్ కూడా ప్రారంభిస్తున్నామన్నారు. వీటిని చదివేందుకు దూర ప్రాంతాలకు పరుగులు తీయకుండా ఆంధ్రాలోనే క్రమశిక్షణ గల విద్యను అభ్యసించేందుకు విద్యార్థులకు వెసులుబాటు కల్పించామన్నారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్కుమార్ అరోరా మాట్లాడుతూ, ఈశ్వరీ లిబరల్ ఆర్ట్స్ స్కూల్ను దేశంలోనే నెంబర్ వన్గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. ఇందుకు కోసం డీన్ డాక్టర్ విష్ణుపద్తో పాటు ఫ్యాకల్టీలందరూ చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. అనంతరం యూనిర్సిటీ పాలక మండలి సభ్యులు డాక్టర్ నికోలస్, డాక్టర్ జానికీ బాక్లే, ప్రశాంత్ మహాపాత్రో, డాక్టర్ గోపాల్ గురు, డాక్టర్ చందన్ గౌడ, డాక్టర్ ప్రదీప్ ఖోస్లా తదితరులు ప్రసంగించారు. యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్ వీరందరినీ దుశ్శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను ప్రదానం చేశారు. అనంతరం మీడియా వారితో సమావేశమైన డాక్టర్ సత్యనారాయణన్ ఈశ్వరీ స్కూల్ ఆఫ్ లిబరల్ ఆర్ట్స్ ప్రత్యేకతలను వివరించారు. వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ కుమార్, డీన్ డాక్టర్ విష్ణుపథ్ తదితరులు ప్రసంగించారు.

## చేనేత సహకార సంఘం ఎన్నికలు తక్షణమే నిర్వహించాలి - పిల్లలమర్రి నాగేశ్వరరావు



మంగళగిరి, మేజర్ న్యూస్ : చేనేత కార్మికులకు నూతన పెన్షన్లు మంజూరి, ప్రభుత్వ నూతన నిబంధనలను రద్దు చేయటం సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.సందర్భంగా మంగళగిరి నగరంలోని చేనేత జౌళి శాఖ కార్యాలయంలో చేనేత కార్మిక సంఘం (ఏఐటీయూసీ) నాయకులు అసిస్టెంట్ కమిషనర్ కి సోమవారం వినతి పత్రాన్ని సమర్పించారు.అర్హులైన చేనేత కార్మికులకు పెన్షన్లు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గత నెలలో ఉత్తర్వులు జారీ చేయడంతో తమకు జనవరి నెల నుంచి వృద్ధాప్య ఫంక్షన్ వస్తుందనిహెూ సంతోషపడిన చేనేత కార్మికులకు ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త నిబంధనల వలన కార్మికులు నిరాశకు గురయ్యారు.పింఛన్ పొందుటకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ పింఛన్ పొందలేక పోతున్నారు కొత్త నిబంధన ప్రకారం చేనేత కార్మికులు పెన్షన్ పొందాలంటే రెండు సంవత్సరాల పాటు వస్త్రాల తయారీకి అవసరమైన నూరు కొనుగోలుకు సంబంధించి జిఎస్టి బిల్లులు చెల్లించి ఉండాలని ఆన్లైన్ ద్వారా వేతనాలు పొందుతున్నట్లు బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన ఆధారాలు తప్పనిసరి అని చెప్పడం బాధాకరంగా ఉంది సహకార సంఘాల్లోనూ మాస్టర్ వీవర్స్ వద్ద పనిచేస్తున్న కార్మికులు ఎప్పటికప్పుడు మజూరీలు తెచ్చుకుంటూనే కుటుంబ పోషణ అంతంత మాత్రంగా ఉంటుందన్న,చేనేత కార్మికులకు ఆన్లైన్ ద్వారా వేతనాలు పొందాలని జిఎస్టి చెల్లింపులు బిల్లులు రూపుమాపడం సరైన విధానం కాదు,50 సంవత్సరాలు నుండి చేనేత గుర్తింపు కార్డు ఉన్న ప్రతి ఒక్క చేనేత కార్మికునికి పింఛన్ ఇవ్వాలని కోరారు.రాష్ట్రంలో చేనేత సహకార సంఘాలకు తక్షణమే ఎన్నికల నిర్వహించాలని కోరారు.వినతి పత్రం సమర్పించిన వారిలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, కోశాధికారి కొత్తూరు మోహన్ రావు,కట్టా హేమసుందర్రావు, కడుపు కన్నయ్య, గొట్టుముక్కల బాలాజీ, జొన్నాదుల భారతి,గజవల్లి వెంకటకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : కేటాయించిన విధుల్లో నిర్లక్ష్యం కనబరిచిన వారి పై చర్యలు తప్పవని, అత్యవసర సమయాల్లో అంకిత భావంతో విధులు నిర్వహించడం ఉద్యోగులు, అధికారుల భాధ్యత అని నగర కమిషనర్ కీర్తి చేకూరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శారదకాలనిలో త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణలో అలసత్వం చూపిన ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయం కార్యదర్శులను విధుల నుండి సస్పెండ్ చేస్తూ నగర కమి షనర్ కీర్తి చేకూరి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిష నర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలోని శారదకాలనిలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో డ్రైన్లు, రోడ్ల నిర్మాణం సమయంలో నీటి కుళాయిలను షిఫ్ట్ చేయకుండుట, డమ్మీలను క్లోజ్ చేయకపోవడం, వాల్ పిట్స్ శుభ్రం చేయడంలో నిర్లక్ష్యవైఖరిపై సంబందిత ఏఈ ఎం.అనూషను, ఎమినిటి కార్యదర్శులు వి.నాగరామ కోటయ్య, ఎం.శ్రుతికీర్తనలను విధుల నుండి సస్పెండ్ చేశామని, వాల్ ఆపరేటర్ చెంచయ్య ను విధుల నుండి తొలగించామని, ఈఈ కె.కోటేశ్వరరావు పూర్తిస్థాయి పర్యవేక్షణ లోపం ఉన్నందున షోకాజ్ నోటీసు జారీ చేశామని తెలిపారు. సదరు ప్రాంతాల్లో డ్రైన్ ల్లో పూడిక తొలగింపులో నిర్లక్ష్యం, పారిశుధ్య పనుల్లో భాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన శానిటరీ ఇన్స్పెక్టర్ ఏ.రాము, శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు ఎన్.అంజనేయులు, డి.వెంకట సురేష్ లను విధుల నుండి సస్పెండ్ చేస్తూ, శానిటేషన్ సూపర్వైజర్ ఆయుబ్ ఖాన్ పర్యవేక్షణ లోపంపై షోకాజ్ నోటీసు జారీ చేశామని తెలిపారు.

## నేడు శివాలయంలో బహిరంగ వేలం పాటలు

పెదకాకాని మేజర్ న్యూస్ : శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానము నందు 2024 -2025 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి వివిధ లైసెన్స్ హక్కులకు 2వ సారి ది. 20-02-2024 మంగళవారం ఉదయం గం.11.00 నుండి ఈ- టెండరు, సీల్డ్ టెండర్ కమ్ బహిరంగ వేలం పాటలు దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో జరుపబడునని ఆలయ ఉపకమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి దాసర శ్రీరామ వరప్రసా దరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు తెలిపారు

# డ్వాక్రా గ్రూప్ సభ్యులను వేధిస్తున్న బుక్ కీపర్






**లంచం ఇస్తే కానీ లోన్ మంజూరు చేయనని తేల్చిన బుక్ కీపర్**

**మహిళలతో అసభ్య పదజాలంతో మాట్లాడుతున్న వెలుగు ఎపీ**

**ఎమ్మెల్యే అనుమతి ఇస్తేనే సంతకం చేస్తానంటున్న వెలుగు ఎపీ**

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ పంచాయితీ పరిధిలోని 8 వ వార్డుకు చెందిన షాలేమ్ డ్వాక్రా గ్రూప్ సభ్యులకు లోన్లు మంజూరు కానివ్వకుండా ఆ గ్రూప్ కి చెందిన బుక్ కీపర్ రత్నకుమారి తీవ్ర ఇబ్బందులకు గుర్తిచేస్తుందని షాలేమ్ డ్వాక్రా గూప్ సభ్యులు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, డిప్యూటీ తహశీల్దార్ కేశవి కి వినతి పత్రం అందించారు. అవనిగడ్డ స్టేట్ బ్యాంక్‌లో షాలేమ్ డ్వాక్రా గ్రూప్ ఖాతాను తెరిచి గత కొన్నేళ్ళుగా లోన్లు తీసుకుంటూ, క్రమపద్ధతిలో డబ్బులు కడుతూ వస్తున్నామని, ప్రస్తుతం తమ గ్రూప్‌కి 3 లక్షల రూపాయలు అప్పు మాత్రమే ఉందని, కొత్త అప్పు కోసం బ్యాంక్ వారిని సంప్రదిస్తే తమ గ్రూప్‌కి లోన్ మంజూరు చేయ డానికి అంగీకారం తెలిపిన తరువాత బుక్ కీపర్ రత్న కుమారి వచ్చి తమకు లోన్ ఇవ్వకుండా అడ్డుపడిందని లంచం ఇస్తే కానీ తమకు లోన్ మంజూరు చేయనివ్వను అని ఖరాకండిగా చెప్పిందని గ్రూప్ సభ్యులు తెలిపారు. బుక్ కీపర్‌పై పిర్యాదు చేయడానికి వెలుగు సిసి, ఎపిల వద్దకు వెలితే సిసి సువర్ణ స్థానిక ఎం.ఎల్.ఎ కార్యాలయం నుండి ఫోన్ చేయిస్తేనే మీ గ్రూప్‌కి లోన్ మంజూరు చేయిస్తామని అన్నారన్నారు.

ఎపి రవి కుమార్ మహిళలు అని కూడా చూడకుండా తమపై చెప్పుకోవడానికి వీలు లేని అసభ్య పదజాలం ఉపయోగిస్తూ మాట్లాడుతున్నారన్నారు. తమ గ్రూప్ కంటే ఎక్కువ రుణాలు చెల్లించాల్సిన గ్రూప్‌లకు సైతం డబ్బులు ఇస్తే కొత్త లోన్లు మంజూరు చేస్తున్నారని, తమకు మాత్రం లోన్ మంజూరు చేయకుండా లంచం ఇస్తే కానీ లోన్ మంజూరు చేయనని చెప్పడం, ఎం.ఎల్.ఎ కార్యాలయం నుండి ఫోన్ చెయించమని చెప్పడం, మహిళలపై అసభ్య పదజాలం ఉపయోగించడం వంటి పనులు చేస్తే డ్వాక్రా గ్రూప్ సభ్యులను లోన్లు ఇవ్వకుండా వేధిస్తున్న వెలుగు ఎపి, సిసి, బుక్ కీపర్లను విధుల నుండి సస్పెండ్ చేసి షాలేమ్ గ్రూప్ సభ్యులకు న్యాయం చేయాలని కోరారు. షాలేమ్ గ్రూప్ సభ్యులకు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు.

## ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఘన నివాళి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** భారత దేశంలో మొఘల్ పాలన ను నిరసిస్తూ అఖండ హిందూ రాజ్య స్థాపనకు నిర్విరామ పోరాటం సలిపిన భరతమాత ముద్దు బిడ్డ మరాఠా యోధుడు, దేశ భక్తుడు ఛత్రపతి శివాజీ మహా రాజ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంత వెంకట గజేంద్ర, రావుజిల్లా నాయకులు చలమల శెట్టి రామకృష్ణ, బొర్రా రాధా, వేములపల్లి వెంకటరమణ, అరిసె హరి బాబు, నల్లగోపుల అమ్మాజీ, కంబాల శంకర్ బాబు, గుత్తి సోమయ్య, మేడా భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులు ప్రారంభం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం మండలం చిన్నాపురం - భవానీపురం రోడ్డు పనులను మచిలీపట్నం నియోజకవర్గ ఇంచార్జి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచులు, వైసీపీ నాయకులు, అభిమానులు ప్రారంభించారు.

## అర్జీలను సకాలంలో పరిష్కరించాలి



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** స్పందన అర్జీలకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉద యం నగరంలోని కలెక్టరే ట్ సమావేశ మందిరంలో జడ్పీ సీఈవో వి జ్యోతిబసు, డిపిఓ నాగేశ్వర్ నాయక్, మచిలీపట్నం ఆర్డిఓ ఎం వాణీలతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ప్రజల విజ్ఞప్తులను ఎంతో ఓపిగ్గా ఆలకించి సంబంధిత అధికారులను పిలిపించడంతో పాటు మండలాల్లో తహసిల్దారులతో కూడా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి వారి సమస్యలను నిర్ణీత గడువులోగా సకాలంలో పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.ఓ పార్వతి, ఐసి డిఎస్‌పి డి సువర్ణ, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, డీఈవో తాహేరా సుల్తానా, మత్స్యశాఖ జేడీ చంద్రశేఖర్, పంచాయతీరాజ్ ఎస్ ఈ విజయ్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ వెంకటరమణ, డిఎంహెచ్ ఓ డాక్టర్ గీతా బాయి, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సతీష్, విద్యుత్ శాఖ ఈఈ భాస్కరరావు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలకు శ్రీకారం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి గ్రామ పేదల ప్రజల ఇళ్ళ స్థలాల లబ్ధివృద్ధి కోసం ప్రభుత్వంతో సైతం పాల దుగు దంపతులు ఒక్క యుద్ధమే చేశారు.ఎన్నో రకాల ఆటంకాలను ఎన్నో రకాల అవరోధాలను ఎదుర్కొన్నప్పటికీ వారిని నమ్ముకున్న గుంటుపల్లి గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం వారి ముఖాల్లో చిరునవ్వులు చూడాలని ముఖ్య ఉద్దేశంతో పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఇళ్ళ స్థలాల అభివృద్ధి సమస్య కోసం పూర్తి స్థాయి పరిష్కారం చేశారు.ఇప్పుడు స్వయంగా ఇబ్రహీంపట్నం ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న పాలడుగు దుర్గాప్రసాద్ బాధ్యత తీసుకుని దగ్గరుండి లబ్ధిదారులతో శంకుస్థాపన కార్యక్రమాలు చేపిస్తున్నారు.దీనిలో భాగంగా ఈరోజు గుంటు పల్లి గ్రామం ఖాజీపేటకు చెందిన తిరుపతమ్మ స్థలంలో ఇబ్రహీంపట్నం ఈ వోఆర్డి మనోజ్‌తో మరియు గుంటుపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి మునీశ్వ రరావు తో కలిసి శంకుస్థాపన కార్యక్రమాన్ని పూర్తి చేశారు. రాజకీ య నాయకుడిగా కాదు ఇచ్చిన మాట కోసం పేదల మనిషిగా ప్రజలకు ఎంతో కొంత న్యాయం చేయాలని దృక్పథంతో ప్రజల పక్షాన ఉంటూ రాజకీ యాలు చేస్తున్న ఇబ్రహీంపట్నం ఎంపీపీ పాలడుగు దంపతులకు గుంటుపల్లి గ్రామ ఇళ్ల స్థలాల లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేసి హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## దళితుల పిలుపు - తంగిరాల సౌమ్య గెలుపు



**నందిగామ, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:** రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం కేసర గ్రామంలో సోమవారం వైసిపి పాలనలో దళితులపై జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను వివరిస్తూ తెదేపా ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగ సంజయ్ వర్మ, నియోజకవర్గ అధ్యక్షుడు మార్నిపూడి వర కుమార్, రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామస్థాయి ఎస్సీ సెల్ నేతలు ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఈ ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో దళితులకు రక్షణ లేకుండా పోయింది.జగన్మోహన్ రెడ్డి తన మోసపూరిత మాటలతో కేవలం ఓటు బ్యాంకు కు మాత్రమే దళితులను పరిమితం చేశాడు.గద్దెనెక్కిన వెంటనే దాదాపుగా 27 దళిత సంక్షేమ పథకాలను రద్దు చేసిన ఘనుడు జగన్ రెడ్డి అన్నారు.రేపు జరగనున్న ఎన్నికలలో దుర్మార్గపు పాలనను అంత మొందించేందుకు దళితులంతా ఏకమై ఈ జగన్ రెడ్డిని ఇంటికి పంపించాలి అన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలశివశంకర్ భగవాన్‌కు ప్రత్యేక పూజలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** బాలశివశంకర్ భగవాన్‌కు విశేష పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. మండల పరిధిలోని దక్షిణచిరువోల్లంక, మోపిదేవి మండల పరిధిలోని కోసూరువారిపాలెం కృష్ణా నదీపాయల నడుమ స్వయంగా వెలసిన బాలశివశంకర్ భగవాన్‌కు ఉత్తరాయనం, హేమంత ఋతువు, మాఘమాసం, శుక్లపక్షం దశమితిథిని పురస్కరించుకుని సోమవారం ఆలయ నిర్వాహకురాలు గుడిసె విజయలక్ష్మి ఆలయ అర్చకులు కాళీభట్ల సుబ్బయ్యశాస్త్రిలు ముందుగా కృష్ణానదీజలాలతో అభిషేకించి నవవిధ అభిషేకాలు, అర్చనలు, గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని విశేషంగా అలంకరించారు. భక్తులు సుదీర్ఘ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయ ఆవరణలో గల గణపతి, కుమారస్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి నాగేంద్రస్వామి పుట్టలో పాలు పోసి మ్రొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్వామి వార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ నిర్వాహకురాలు గుడిసె విజయలక్ష్మి స్వయంగా పర్యవేక్షించారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** సోమవారం సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు స్థానిక జవ్వారు పేట సెంటర్, కోనేరు సెంటర్ లో శ్రీఛత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం వక్తలు మాట్లాడు హైందవ జాతి రక్షణకై కత్తిపట్టిన శంకరుడు, పరాయిపాలకులకు యమకింకరుడు సామ్రాట్ శ్రీఛత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీఛత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ నాగలింగం అయోధ్య రామచంద్రరావు, సీనియర్ జర్నలిస్టు రాజేంద్రప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ రాగి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి హేమంత్ భవాని కుమార్, జనసేన నాయకులు గడ్డం రాజు, కొత్త గుండు రమేష్, ట్రస్ట్ సభ్యులు పి. శ్రీనివాసరావు నాయుడు, దుర్గారావు నాగసాయి మనోహర్ ఘంటా సతీష్, జి. ఇంద్ర కుమార్, వైవిఆర్ పాండురంగారావు, వెన్న ఫణి, శ్రీఛత్రపతి శివాజీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాలంటీర్లకు సేవ మిత్ర పురస్కారం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** తాళ్లపాలెం పంచాయతీలోని 50 మంది గ్రామ వాలంటీర్లను పేర్ని కిట్టు చేతుల మీదగా సేవా పురస్కారాలను అందించి సత్కరించారు. గ్రామ వాలంటీర్ల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాళ్లపాలెం మాజీ సర్పంచ్ వాలిశెట్టి రవిశంకర్, కృష్ణాజిల్లా వైయస్సార్సీపి రైతు విభాగం అధ్యక్షులు శ్రీకాకుళం నాగేశ్వరరావు (బాబు), గృహ సారథులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డీ.యం.




**గన్నవరం, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ :** ఈ రోజు ఉదయం 11.00 గంటల నుండి 12.00 గంటల వరకు ఎ పి ఎస్ ఆర్ టి సి గన్నవరం డిపో లో డయల్ యువర్ డి.యం. కార్యక్రమం నిర్వహించబడును. గన్నవరం డిపో బస్సులకు సంబంధించి ప్రయాణికులు వారి సలహాలు, సూచనలు, సమస్యలు పై సమయము లో 8790996090 నెంబరు కు ఫోన్ చేసి ఎ పి ఎస్ ఆర్ టి సి అభివృద్ధికి తోడ్పడాలని గన్నవరం డిపో మేనేజర్ కోరుచున్నారు.



## అర్జీదారులను చూసి స్పందించిన కలెక్టర్

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ :** ప్రజా కలెక్టర్‌గా పేరు తెచ్చుకున్న జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మరోసారి ప్రజా సమస్యలపై స్పందించి అర్జీదారుల మన్ననలు చూరగొన్నారు. అధికారులకు ఎన్నికల శిక్షణ కార్యక్రమం నేపథ్యంలో ఈ నెల 19వ తేదీ సోమవారం నాటి స్పందన కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా రద్దుచేయడం జరిగింది. ఇందుకు సంబంధించి కలెక్టర్ డిల్లీరావు పత్రికా ప్రకటనను కూడా జారీచేశారు. అయితే ఈ విషయం తెలియక కొందరు అర్జీదారులు సోమవారం ఉదయన్నే యథావిధిగా కలెక్టర్ కార్యాలయానికి తరలివచ్చారు. సోమవారం ఉదయం మేరీస్ స్టెల్లా కాలేజీలో ఏఆర్వోలకు ఎన్నికల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి కలెక్టరేట్‌కు చేరుకున్న కలెక్టర్ డిల్లీరావు.. అక్కడ ఉన్న అర్జీదారులను చూసి తక్షణమే స్పందించారు. హుటాహుటిన అందుబాటులో ఉన్న జిల్లా అధికారులను పిలిపించుకొని అర్జీదారుల నుంచి అర్జీలను స్వీకరించి సుదీర్ఘంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్జీ ఏ శాఖకు సంబంధించిందో ఆ శాఖ జిల్లాస్థాయి అధికారిని ఫోన్ ద్వారా సంప్రదించి సమస్య పరిష్కారానికి సూచనలిచ్చారు. దీంతో అర్జీదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. సుదూరు ప్రాంతాల నుంచి తమ సమస్యలను జిల్లా కలెక్టర్‌కు విన్నవించుకుందామని కలెక్టరేట్‌కు వచ్చిన అర్జీదారులు స్పందన కార్యక్రమం రద్దయిన విషయాన్ని తెలుసుకొని నిరాశకు గురయ్యారు. అయితే వెనుదిరుగుదామన్న తరుణంలో జిల్లా కలెక్టర్ స్వయంగా తమను పిలిచి మరీ అర్జీలు స్వీకరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి కలెక్టర్ ఉండటం మా జిల్లా ప్రజలు చేసుకున్న అదృష్టమని.. ఇది జిల్లా అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని అర్జీదారులు పేర్కొన్నారు.

## రైతు కుటుంబానికి సొసైటీ సాయం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండలం మా జేరు సొసైటీలో సభ్యత్వంలో కలిగి ఇటీవల మృతిచెందిన మాజేరు సొసైటీ మాజీ అధ్యక్షు లు యార్లగడ్డ రామలిం గయ్య (85) కుటుంబా నికి సొసైటీ తరపున రూ.10వేల సహాయాన్ని ఆయన కుమారులకు సొసైటీ చైర్పర్సన్ అరజా శివశంకర్ అందచేశారు. ఈ కార్యక్రమంలో సీఈవో ఎస్ఎస్.చక్రపాణి, పర్సన్లు మోతుకూరి నాగమల్లేశ్వరరావు, పల్లి కోటేశ్వర రావు, రైతులు పాల్గొన్నారు.

## 21న జిల్లా ఉపాధి కార్యాలయంలో మెగా జాబ్ మేళా..

విజయవాడ మేజర్ న్యూస్ : జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, స్కిల్ డెవలప్మెంట్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు ఈ నెల 21వ తేదీ అనగా బుధవారం నాడు విజయవాడలోని 5వ నెంబర్ రోడ్డులో ఉన్న ప్రభుత్వ ఐ.టి.ఐ కలశాల ప్రాంగణంలో మేగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి విక్టర్ బాబు ఒక ప్రకటనలో వెల్లడించారు.

ఈ మెగా జాబ్ మేళాలో(15)కంపెనీలు పాల్గొన్నారు.

(1)వరుణ్ మోటార్లు ప్రైవేట్ లిమిటెడ్, (2)బి జెడ్ ఫిన్సర్వ్, (3)రిలయన్స్ జియో, (4)సంతోష్ మోటార్స్, (5)యాక్సిస్ బ్యాంక్, (6)కొటక్ బ్యాంక్, (7)మెడ్ ప్లస్, (8)ఆదిత్య ఫార్మసీ, (9)ముత్తూట్ ఫైనాన్స్, (10)హెటెరో, (11)జెన్యూన్ సెక్యూరిటీ సర్వీస్, (12)నోఓటల్, (13)అరబిందో, (14)ఆయేషా హాస్పటల్, (15)స్పందన స్ఫూర్తి

తదితర పోస్టులకుఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు.కావున జిల్లాలోని పదవ తరగతి ఐటీఐ డిప్లొమా ఇన్ మెకానిక్స్, ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన 18 సం॥ఎలు నుండి 35 సంవత్సరాలు లోపు నిరుద్యోగులు పూర్తి బయోడేటా,ధృవ పత్రాలు జిరాక్స్ కాపీలు,ఆధార్ కార్డుతో నేరుగా ఇంటర్వ్యూకి హాజరుకావాలని సూచించారు.ఎంపికైన అభ్యర్థులకు నెలకు 12,000/-నుండి 25,000/-వరకు వేతనం లభిస్తుంది అని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు www.ncs.gov.in వెబ్సైట్లో వివరాలను నమోదు చేసుకోగలరు అని తెలిపారు.ఇతర వివరాలకు 8142416211 నెంబర్ కి సంప్రదించవచ్చు చెప్పారు.

# తొలి ఓటు ఆలోచించి వేయండి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నూతనంగా ఓటు హక్కును పొందిన యువత తొలి ఓటును ఆలోచించి, ధర్మాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సక్రమంగా వినియోగించాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన "మై ఫస్ట్ ఓట్ ఫర్ సీబీఎన్" కార్యక్రమంలో బుద్ధప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఓటు హక్కు వచ్చిన యువతి యువకులను ఉద్దేశించి బుద్ధప్రసాద్ మాట్లాడారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం గల దేశం భారతదేశం మాత్రమేనని, అటువంటి దేశంలో మీరు వేసే ఓటు ప్రజాస్వామ్యానికి చేటు కాకూడదు అని బుద్ధప్రసాద్ అన్నారు. ఓటు వేసే ముందు ఎవరికి వేయాలి, ఎటువంటి వారికి వేయాలో ముందుగా ఆలోచించుకుని వేయాలని, మనం వేసే ఓటు చరిత్ర గతిని మారుస్తోందని అన్నారు. మన గ్రామం, మన రాష్ట్రం, మన దేశం భవిష్యత్తు మనం ఎన్నుకునే లీడర్ పైనే ఆధారపడి ఉంటుందని తెలియచేసారు. దానికోసం సరైన విజన్ గల నాయకుడిని ఎన్నుకోవాలని కోరారు. అటువంటి విజన్ గల నాయకుడు చంద్రబాబు నాయుడు మాత్రమేనని అన్నారు. 78 సంవత్సరాల వయసులో కూడా యువత భవిత కోసం ఆలోచిస్తున్న ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. నాడు చంద్రబాబు నాయుడు విజన్ 2020 ని ప్రారంభించి రాష్ట్రానికి ఐటి కంపెనీలను తీసుకుని వచ్చారని గుర్తుచేశారు. రాష్ట్ర విభజన అనంతరం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఎన్నో పరిశ్రమలను తీసుకుని వస్తే, వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వచ్చిన కంపెనీలను కూడా రాష్ట్రం నుండి బయటకు పంపించేసారన్నారు. అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసారని అన్నారు. కావున మొదటిసారి ఓటు హక్కుని వినియోగించుకునే ప్రతి ఒక్కరూ కూడా రాష్ట్రాన్ని ఎవరైతే అభివృద్ధి పథంలో నడిపిస్తారో గుర్తించి, వారికి ఓటు వేయాలని కోరారు. మొదటిసారి మీరు వేసే ఓటు రాష్ట్ర భవిష్యత్తుని నిర్ణయిస్తుందని తెలిపారు. తాను ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో భారత రాష్ట్రపతి అభ్యర్థిగా డా.ఏపీజే అబ్దుల్ కలాం కి వేసిన ఓటు తనకెంతో సంతృప్తిని ఇచ్చిందని బుద్ధప్రసాద్ గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, అశ్వరావు పాలెం సర్పంచ్ లంకమ్మ ప్రసాద్, అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వర రావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి దివి యుగందరి, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి రావి రత్నగిరి, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు మోర్ల శివకుమార్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మద్దూరి కాంతారావు, నియోజకవర్గ తెనుగు మహిళ అధ్యక్షురాలు బండే కనకదుర్గ, నాగాయలంక మండల తెలుగు యువత అధ్యక్షులు మేడికొండ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి 46వ వార్షిక కళ్యాణం





**చల్లపల్లి మేజర్ న్యూస్ :** స్థానిక విజయవాడరోడ్లో వేంచేసియున్న శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయంలో స్వామివారి 46వ వార్షిక కళ్యాణమహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. మాఘ శుద్ధ దశమి సందర్భంగా ఉదయం కలశ ప్రతిష్ట, అఖండ జ్యోతి, ధ్వజారోహణ, అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులకు శాస్త్రోక్తంగా కళ్యాణోత్సవం నిర్వహించారు. వేదపండితులు కొండిపర్తి లీలాజయకృష్ణమాచార్యుల నేతృ త్వంలో పండితులు దంపతులచేత కళ్యాణోత్సవాన్ని జరిపించారు. చల్లపల్లి మండల విశ్వబ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో జరిగిన వార్షిక కళ్యాణోత్సవాన్ని కమిటీ పెద్దలు శామీరుపేట సాయిబాబు, నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, కేశనకుర్తి శరతాబ్బాబు, అడ్డాడ ప్రసాద్బాబు, డోలా శ్రీనివాసరావు, అడ్డాడ వెంకటేశ్వర రావు, అయ్యంకి నాగబ్రహ్మాచారి, సుబ్బయ్య, రవీంద్రబాబు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. గర్భాలయంలో, మూలవిరాట్ శ్రీగోవిందమాంబా సమేత వీరబ్రహ్మేంద్రస్వామి, ఈశ్వరీదేవిలకు విశేష అలంకరణలు చేశారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. సుమారు రెండువేల మందికి పైగా భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు.

## ఎన్నికల విధుల నిర్వహణలో సరైన అవగాహన, ప్రణాళిక ముఖ్యం





**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ :** విధివిధానాలపై స్పష్టమైన అవగాహన, పటిష్ట ప్రణాళిక అమలు ద్వారా ఎన్నికల విధులను విజయవంతంగా నిర్వర్తించవచ్చని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. విజయవాడలోని మేరీస్ స్టెల్లా కాలేజీ సమావేశ మందిరంలో అసెంబ్లీ నియోజకవర్గాల అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ (ఏఆర్వో)లకు రెండో విడత సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ సోమవారం ప్రారంభమైంది. తూర్పుగోదావరి, గుంటూరు, బాపట్ల, పల్నాడు, కృష్ణా, ఏలూరు, ఎన్టీఆర్, ప్రకాశం జిల్లాల ఏఆర్వోలకు అయిదు రోజుల శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో జాతీయస్థాయి మాస్టర్ ట్రైనర్లు కుముద్ కుమార్ ఝా, జీఆర్ హరిశిల్పలతో పాటు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, డిప్యూటీ సీఈవో ఎస్.మల్లిబాబు, ఆర్డీవో బీహెచ్ భవానీ శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఆర్వో, పీవోల పాత్ర చాలా కీలకమైందని... ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి జాతీయస్థాయి మాస్టర్ ట్రైనర్లు ఇచ్చే శిక్షణను ఏఆర్వోలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తొలిదశలో ఈ నెల 12 నుంచి 16వ తేదీ వరకు 118 మంది ఏఆర్వోలకు విజయవంతంగా శిక్షణ ఇవ్వడం జరిగిందని.. ఈ నెల 19న ప్రారంభమై అయిదు రోజుల పాటు జరిగే రెండో విడత కార్యక్రమంలో 124 మంది ఏఆర్వోలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. నిర్వర్తించాల్సిన విధులపై స్పష్టమైన అవగాహన, సరైన ప్రణాళిక రూపకల్పన, అమలు ముఖ్యమన్నారు. ముఖ్యమైన అంశాలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని.. నామినేషన్ ప్రక్రియ వంటి కీలక అంశాలపై థియరీతో పాటు ప్రాక్టికల్ అప్రోచ్‌తో సబ్జెక్టుపై పరిజ్ఞానం పెంచుకోవాలని కలెక్టర్ డిల్లీరావు సూచించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల విధుల నిర్వహణకు నిబద్ధత, అవగాహన ముఖ్యమని.. నామినేషన్ ప్రక్రియ, అర్హత-అనర్హత, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఈవీఎం, వీవీప్యాట్ అడ్మినిస్ట్రేషన్ తదితరాలపై శిక్షణ కార్యక్రమాల ద్వారా స్పష్టమైన అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఆర్వో బుక్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ సూచించారు. డిప్యూటీ సీఈవో ఎస్.మల్లిబాబు మాట్లాడుతూ ఎన్నికల విధులను విజయవంతంగా నిర్వర్తించేందుకు బృంద స్ఫూర్తి.. అధికారులతో పటిష్ట సమన్వయం ముఖ్యమని పేర్కొన్నారు. ఒత్తిడిని దరిచేరనీయకుండా ఓర్పుతో విధులను నిర్వర్తించాల్సి ఉంటుందని డిప్యూటీ సీఈవో ఎస్.మల్లిబాబు అన్నారు.